కర్నూలు | నంద్యాల
వార్త
31 మార్చి 2026 మంగళవారం పేజీలు 4

## పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధిః**

పేదవాడి సొంతింటికల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల నియోజకవర్గ పరిధిలోని శిల్పానగర్ నందు నిర్మించిన గృహాలను మంత్రి లబ్దిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50,893 లక్షల ఇళ్ళ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నంద్యాలలో ఈ ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, కోమలి హోటల్ మధు, నంద్యాల మండల టీడీపీ కన్వీనర్ మునగాల విశ్వనాథ్‌రెడ్డి, పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు లబ్దిదారులు పాల్గొనగా సొంత ఇల్లు పొందిన లబ్దిదారులు మంత్రి ఫరూక్‌కు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భర్తను.. కడతేర్చిన భార్య..!

**డోన్ మార్చి 30 ప్రభాతవార్త**

కట్టుకున్న భర్తలు కాటికి పంపిన భార్య ఉదాంతం డోన్ పట్టణంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే వెల్దుర్తి మండలం పేరాముల గ్రామానికి చెందిన చెన్నకేశవరెడ్డి 45 సంవత్సరాలు అనే వ్యక్తికి డోన్ మండలం కామ గాని గుంట్ల గ్రామానికి చెందిన రాతన మమతతో వివాహం దాదాపు 20 సంవత్సరాల క్రితం జరిగినట్లు తెలిసింది మృతునికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నట్లు తెలిసింది మృతుడు చెన్నకేశవరెడ్డి డ్రిప్ టెక్నీషియన్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని గ్రామస్తులు తెలిపారు భార్యాభర్తల మధ్య ఏ సమస్య వచ్చిందో తెలియదు కానీ 28వ తేదీ శనివారం రాత్రి 12



గంటల సమయంలో భార్య మమత రోకలి బండితో నిద్రిస్తున్న చెన్నకేశవరెడ్డి పై దాడి చేయడంతో రక్తస్రావంలో పడి ఉన్న తండ్రిని చూసి పిల్లలు చుట్టుపక్కల వారికి తెలపడంతో వారు వెంటనే స్థానిక ప్రజా వైద్యశాలకు తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేస్తుండగా సోమవారం ఉదయం 6 గంటల సమయంలో మృతి చెందినట్లు వారితో తెలిపారు గాయపరిచిన రోజు కూడా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వకుండా కర్నూలుకి తరలించారు చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందిన బాధితులు తెలిపారు మృతుని బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సీఐ ఇంతియాజ్ భాష తెలిపారు

# ఎమ్మెల్యే పార్థసారథికి.. 10 లక్షలు ఇచ్చాను..!

- కురాన్ సాక్షిగా చెబుతున్న సాదీ రౌఫ్...
- ఎమ్మెల్యే పార్థసారథి 50 లక్షల లంచం ఇవ్వాలని వేధిస్తున్నాడు..
- సొంత కూటమి నేత సంచలన వ్యాఖ్యలు
- రాజకీయాల్లో పెను భూకంపం!



**ఆదోని క్రైమ్ మార్చి,30 ప్రభాతవార్త ;**

కూటమి ఎమ్మెల్యేపైనే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాదీ రౌఫ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి తనను 50 లక్షల రూపాయల లంచం డిమాండ్ చేశారని, ఇప్పటికే 10 లక్షలు ఇచ్చానని చెబుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పట్టణంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇక వివరాల్లోకి వెళితే ఆదోని పట్టణంలోని రిలయన్స్ ట్రెండ్స్ పక్కన ఉన్న తన స్థలానికి సంబంధించి ఎమ్మెల్యే పార్థసారథి తనను వేధిస్తున్నారని సాదీ రౌఫ్ ఆరోపిస్తున్నారు. ప్లాన్ అప్రూవల్ ఉన్నప్పటికీ, చిన్నపాటి డివియేషన్ ఉందన్న సాకుతో ఎమ్మెల్యే వసూళ్లకు తెరలేపారని ఆయన ధ్వజమెత్తారు. ఖురాన్, భగవద్గీత, బైబిల్ సాక్షిగా తాను నిజం చెబుతున్నానని.. ఎమ్మెల్యే 50 లక్షలు అడిగితే ఇప్పటికే 10 లక్షలు ముట్టజెప్పానని సాదీ రౌఫ్ స్పష్టం చేశారు. మిగిలిన 40 లక్షల కోసం ఎమ్మెల్యే తనను తీవ్రంగా వేధిస్తున్నారని, మున్సిపల్ అధికారులు మరియు ఇతర సిబ్బందిని తన బిల్డింగ్ వద్దకు పంపి తనను అగౌరవపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో కునిగిరి నీలకంఠం అనే వ్యక్తి మధ్యవర్తిత్వం వహించారని, ఆయనకు కూడా లక్ష రూపాయలు అదనంగా ఇచ్చినట్లు సాదీ రౌఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే పార్థసారథి తనతో మాట్లాడుతూ నీకు గుజిరి ఉంది, సిసిఐ పత్తి కొనుగోలు సెంటర్లు ఉన్నాయి.. ఎక్కడి నుండి అయినా సంపాదించి 50 లక్షలు ఇవ్వు" అని ఎమ్మెల్యే తనతో అన్నట్లు రౌఫ్ బయటపెట్టారు. సొంత కూటమికి చెందిన సీనియర్ నేతపైనే ఎమ్మెల్యే ఇలా బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడటం ఇప్పుడు కూటమి కార్యకర్తల్లో తీవ్ర చర్చకు దారితీసింది. అవినీతి రహిత పాలన అందిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వంలో, ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి ఇలాంటి వసూళ్లకు పాల్పడటం ఇప్పుడు ఆదోని నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది.

**ఎమ్మెల్యే పార్థసారథి వివరణ..:** ఈ ఆరోపణల నేపథ్యంలో ఎమ్మెల్యే పార్థసారథి తనపై వస్తున్న విమర్శలకు స్పందించారు "పది మంది గుండాలను వేసుకొస్తే భయపడతానా? నీ అక్రమ వ్యాపారాలు అందరికీ తెలుసు!" నీ బెదిరింపులకు అదరను బెదరను! సాదీ రవూఫ్ కబ్జాలపై ఎమ్మెల్యే పార్థసారథి పెద్ద మసీదుకు సంబంధించి కాంప్లెక్స్ లు కబ్జా చేసావు నీ ఆరోపణలకు నేను భయపడను.

## కష్టానికి ఫలితం రాక..
# ప్రాణం కోల్పోయిన.. రైతు..!

**ఎమ్మిగనూరు టౌన్, మార్చి30, ప్రభాతవార్త:**

అప్పుల భారంతో నలిగిన జీవితం.. కుటుంబ కలహాలతో ముడిపడి చివరకు ప్రాణాంతకంగా మారింది. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఓ యువ రైతు ప్రాణాలను బలితీసుకుని, ముగ్గురు చిన్నారులను తండ్రి లేని లోకంలోకి నెట్టింది. ఎమ్మిగనూరు మండలం, కడివెళ్ల గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన గ్రామాన్ని శోకసంద్రంలో ముంచెత్తగా, అప్పులు-ఆవేశం కలిస్తే ఎంతటి విషాదం సంభవిస్తుందో మరోసారి తేటతెల్లం చేసింది. గ్రామానికి చెందిన బోయ పెద్దయ్య కుమారుడు బోయ మారెప్ప (30) ఈ దుర్ఘటనకు గురయ్యాడు. బోయ మారెప్పకు



రాళ్లదొడ్డి గ్రామానికి చెందిన తిమ్మప్ప, లక్ష్మి దంపతుల..

• వివరాలు 2లో

## 14 ఏళ్ల క్రితం..హత్య కేసులో..
# 12 మందికి జీవితఖైదు

**ఆళ్లగడ్డ మార్చి30, ప్రభాతవార్త :**

14 ఏళ్ళక్రితం సంచలనం సృష్టించిన చింతకుంటలో 4 హత్యల కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2012 ఫిబ్రవరిలో ఆళ్లగడ్డ మండలం చింతకుంట గ్రామంలో ఇంజేటి కృష్ణారెడ్డి ఇంటిపై ప్రత్యర్థులు దాడి చేసి నలుగురిని కత్తులతో దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనలో ఇంజేటి కృష్ణారెడ్డితో పాటు ఆయన భార్య గోవిందమ్మ, కుమారుడు మలికార్జున రెడ్డి, ముఖ్యనుచరుడు నడిపి మాబు(దుబ్బి ) మృతి చెందారు. ఈ కేసులో ఆళ్లగడ్డ పోలీసులు మొత్తం 19 మంది పై కేసు నమోదు చేశారు. విచారణ సమయానికి 7 మంది నిందితులు మృతి చెందగా, మిగిలిన 12 మంది పై అభియోగాలు రుజువయ్యాయి. దీనిపై నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజు సంచలన తీర్పు ఇస్తూ 12 మంది నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించారు. ఈ తీర్పుతో దీర్ఘకాలంగా కొనసాగిన కేసుకు ముగింపు లభించింది.

# అన్నదానం సిబ్బంది తలోదారి..!?

- విధులన్నీ అయ్య వార్ల సేవలో..?
- ఉచిత సిబ్బంది అన్నదానంకు దిక్కు..?

**శ్రీశైలం ప్రాజెక్టు మార్చి 30,ప్రభాతవార్త**

అన్ని దానాల కన్నా అన్నదానమే మిన్న అన్నది పెద్దల మాట శ్రీశైల క్షేత్రం కు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం అన్నదాన వితరణ విభాగమును భక్తులకు దేవస్థానం ఏర్పాటు చేసింది. సాధారణ రోజుల్లో వందలాదిమంది, పర్వదినాల్లో వేలాదిమంది భక్తులు దేవస్థానం అన్నదానంలో పాల్గొని సంతృప్తిని వ్యక్తం చేస్తుంటారు. ఈ అన్నదాన వితరణకు భక్తులు పెద్ద సంఖ్యలో విరాళాలు కూడా సమర్పిస్తుంటారు. భక్తులకు అన్నదానం అందించే విషయంలో దేవస్థానం కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సిబ్బందిని నియమించింది. ఈ సిబ్బంది అప్పగించిన విధుల్లో కొనసాగకుండా తలో దారిలో విధులను నిర్వర్తించడం కోస మెరుపు. ఈ సిబ్బంది విధులన్నీ అయ్య వార్ల సేవలో తరించడం ఆశ్చర్యముకు గురిచేస్తుంది. అన్నదానంలో విధులు నిర్వర్తించాల్సిన సిబ్బంది ఏకంగా అన్నదానం వ్యవహారాలన్నీ సరిచూసే అయ్యవారి సేవలో తరిస్తూ, దాతల దర్శనాల పేరిట కాలం వెళ్లబుచ్చడం పరిపాటిగా మారింది. నిజమైన దాతలకు సేవలు అందించడం లేదన్న విమర్శలు కూడా లేకపోలేదు. మరికొందరు సిబ్బంది పాలక మండలి సభ్యుల సేవలోనే తరించడం జరుగుతుంది. అన్నదానం అధికారుల స్వలాభం కోసం కొందరు సిబ్బంది, పాలకమండలి సభ్యుల సేవలో మరికొందరు పనిచేయడం భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది. కట్టడి చేయాల్సిన అధికారులే సిబ్బందిని పక్కదారి పట్టించడం విమర్శలకు గురిచేస్తుంది. అన్నదానంలో సరిపడా సిబ్బంది లేరన్న వార్తలు వినబడుచున్న ఉన్న వారిని సైతం పక్కదారి పట్టించడం విమర్శలకు దారితీసింది. జీతం తీసుకుంటున్న సిబ్బంది విధుల్లో ఉండకపోవడంతో గత్యంతరం లేని స్థితిలో ఉచిత సేవలు అందించే వారే అన్నదానంకు దిక్కు అయినట్లు పరిస్థితులు దాపురించాయన్న స్థితి నెలకొంది. ఏది ఏమైనప్పటికీ అన్నదానం సిబ్బంది గా జీతభత్యాలు పొందుతున్న వారి వివరాలు సేకరించి దేవస్థానం అన్నదానం విభాగములోనే విధులు నిర్వర్తించే విధంగా క్షేత్రపాలనాధికారి చర్యలు తీసుకుంటే బాగుంటుందన్న భక్తులు




## ఆర్యవైశ్య భవన నిర్మాణానికి.. కోటి రూపాయలు విరాళం

**కర్నూలు హాస్పటల్ మార్చి30 ప్రభాతవార్త :**

విజయవాడలో నిర్మిస్తున్న నూతన ఆర్యవైశ్య మహాసభ భవనానికి ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా టీజీవి సంస్థల నుంచి రూ.50 లక్షల చెక్కును.. ఆర్యవైశ్య మహాసభకు ఇచ్చారని ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య తెలిపారు. గతంలో కూడా ఈ భవన నిర్మాణానికి రూ.50 లక్షలు ఇచ్చారు. మొత్తం కోటి రూపాయలు ఈ భవన నిర్మాణానికి టీజీవీ సంస్థల నుండి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ గుప్తాకి వీరు



కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఎప్పుడూ అండగా ఉంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ దోమ జగదీష్ గుప్తా, ఇల్లూరు తిరుపాల్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిశెట్టి నవీన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శేషగిరి శెట్టి, ఆర్యవైశ్య సంఘ నాయకులు నాగిళ్ల రాజగోపాల్, ఇల్లూరు సుధాకర్, వాయిగండ్ల సుబ్బారావు, విట్టల్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు

## పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయాలి : ఎమ్మెల్యే కోట్ల

**డోన్ మార్చి 30 ప్రభాతవార్త**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశువుల పాత్ర ఎంతో ముఖ్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు సోమవారం డోన్ మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామంలో డోన్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రేణుక రాజా నారాయణ మూర్తి వైస్ చైర్మన్ జమ్మి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నీ ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం



తీసుకుంటున్న చర్యలు గురించి రైతులకు వివరించారు ప్రభుత్వం చేపడుతున్న పశు టీకా కేంద్రాలు పశు ఆరోగ్య సేవలు వైద్య శిబిరాలు ఇన్సూరెన్స్ పథకాల వంటి అంశాలను కూడా రైతులకు వివరించారు అనంతరం వెటర్నరీ నిపుల ద్వారా పశువులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు మందులు పంపిణీ టీకాలు పోషకహార వివిధ పశు రోగాలకు నివారణ పై అవగాహన కల్పించారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినం చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి పంచాయతీరాజ్ ఏ ఈ నారాయణ గ్రామ సర్పంచ్ ఉప్పరి రాధా సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీరాములు గ్రామ నాయకులు ఉప్పరి రామాంజనేయులు మాజీ సర్పంచ్ నారాయణ ఈడిగ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

## గూళ్యంలో గోల్డ్ మాఫియా..
# సైబర్ నేరగాళ్లు..!

- తాకట్టు పెట్టిన బంగారం మాయం చేస్తున్న వడ్డీ వ్యాపారస్తులు
- గూళ్యంలో జోరుగా సాగుతున్న బంగారు తాకట్టు వ్యాపారం
- పట్టించుకోని పోలీసులు.. బెంబేలెత్తుతున్న ప్రజలు

**హాలహర్వి, మార్చి 30, ప్రభాతవార్త;**

తమ కుటుంబ అవసరాలకు నిరుపేదలు, మధ్యతరగతి వారు తమతో ఉన్న కాస్తోకూస్తో బంగారాన్ని ప్రైవేట్ బంగారం వడ్డీ వ్యాపారులతో తాకట్టు పెట్టి అప్పు తీసుకుంటారు. కొన్ని రోజులకు అప్పు చెల్లిస్తాం తమ బంగారం ఇవ్వాలని అడిగితే తీసుకున్న అప్పుకు సరిపోయింది బంగారం ఇవ్వం.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బంగారం వడ్డీ వ్యాపారులు ప్రజలను బెదిరిస్తున్నారు. తాకట్టు పెట్టిన బంగారాన్ని మాయం చేస్తున్నారు. సంబంధిత పోలీసులు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే.... మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో దాదాపు పది మంది బంగారం వడ్డీ వ్యాపారులు ఎలాంటి అనుమతి లేకుండా అధిక వడ్డీకి బంగారం తాకట్టు పెట్టుకుని ప్రజలను మోసం చేస్తున్నారు. గూళ్యం గ్రామంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి భర్త ఓ బేకరి నిర్వాహకుడి దగ్గర గత ఏడాది 9 తులాల బంగారం రూ.3.50 లక్షలకు తాకట్టు పెట్టుకున్నాడు. అయితే బంగారం తాకట్టు పెట్టిన బాధితుడు గత వారం రోజుల క్రితం వ్యాపారి దగ్గరకు వెళ్లి వడ్డీ, అసలు చెల్లిస్తాను, తాను తాకట్టు పెట్టిన బంగారం ఇవ్వాలని అడిగాడు. అయితే ఆ వ్యాపారి బంగారం ఇవ్వను నీవు తీసుకున్న అప్పుకు సరిపోయింది, బంగారం ఇవ్వను.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ బాధితుడిని బెదిరించాడు. బాధితుడు చేసేదేమి లేక పోలీసులను ఆశ్రయించాడు. అదేకాకుండా అదే గూళ్యం గ్రామంలో మెడికల్‌షాపు నిర్వాహకుడు కూడా బంగారం వడ్డీ వ్యాపారం చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. గూళ్యం గ్రామానికి బాధితుడు తన భార్య మెడలో ఉన్న తాళిబొట్టు, బంగారం చైన్, తదితర బంగారం..

• వివరాలు 2లో

## ప్రజా ఫిర్యాదులపై..
# న్యాయం చేస్తాం

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 98 ఫిర్యాదులు**

**కర్నూలు, మార్చి 30, ప్రభాతవార్త :**



జిల్లాలో ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 98 ఫిర్యాదులు నమోదయ్యాయి. వచ్చిన ఫిర్యాదుల్లో ప్రధానంగా ఉద్యోగాల పేరుతో మోసాలు, డబ్బులు తీసుకుని వాగ్దానాలు నిలబెట్టుకోకపోవడం, వ్యవసాయ సంబంధిత మోసాలు, కుటుంబ వివాదాలు వంటి అంశాలు ఉన్నాయి. హైదరాబాద్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.11.13 లక్షలు తీసుకుని మోసం చేశారని ఒకరు ఫిర్యాదు చేయగా, ప్రభుత్వ ఉద్యోగం పేరుతో రూ.3 లక్షలు తీసుకున్నారని మరో వ్యక్తి ఫిర్యాదు చేశారు. కుటుంబ వివాదానికి సంబంధించిన భీమా డబ్బుల విషయంలో కూడా ఒక ఫిర్యాదు నమోదైంది. ఈ ఫిర్యాదులన్నింటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపించి, త్వరితగతిన విచారణ జరిపి నివేదికలు సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి ఫిర్యాదుపై స్పందించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లోకాయుక్త..
# వార్షిక నివేదిక సమర్పణ

**: గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు నివేదిక అందజేత**
**: 2025లో 3,654 ఫిర్యాదుల పరిష్కారం**

**కర్నూలు, మార్చి 30, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ 2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను ఉపలోకాయుక్త పి. రజని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అధికారికంగా సమర్పించారు. లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త చట్టం, 1983లోని సెక్షన్ 12(5) ప్రకారం ఈ నివేదికను అందజేశారు. ఈ నివేదికలో 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు లోకాయుక్త సంస్థ నిర్వహణ, సాధించిన విజయాలు, చేపట్టిన చర్యలపై సమగ్ర వివరాలు పొందుపరచబడ్డాయి. లోకాయుక్త పదవీకాలం ముగియడంతో పి. రజని 15.09.2024 నుంచి అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. 2025 సంవత్సరంలో మొత్తం 3,106 కొత్త ఫిర్యాదులు అందగా, పెండింగులో ఉన్న 4,325 కేసులతో కలిపి మొత్తం 7,431 కేసులు పరిష్కారానికి వచ్చాయి.




• వివరాలు 2లో

## శ్రీశైల మల్లన్నకు
# సహస్ర దీపార్చన..!

**శ్రీశైలం ప్రాజెక్టు మార్చి 30,ప్రభాతవార్త :**



శ్రీశైలం క్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారం సేవలను శాస్త్రోక్తముగా నిర్వహించారు. రాత్రి ఉభయ దేవాల ప్రాంగణం లోని పురాతన మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్ర దీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపారు. తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయ దేవాలయ ప్రాంగణంలోని స్వామి అమ్మవార్లకు వెండి రథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామి అమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన వెండి రథసేవలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చక స్వాములు, ఆగమ పండితులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం.. ప్రసవం

**: ఇద్దరిపై ఫోక్సో కేసు**

**కర్నూలు, మార్చి 30, ప్రభాతవార్త :**

కర్నూలు మండల పరిధిలోని ఈ తాండ్రపాడు గ్రామానికి చెందిన మైనర్ బాలికపై ఇద్దరు అత్యాచారం చేశారు. దీంతో గర్భం దాల్చిన బాలిక ప్రసవించింది. ఈ తాండ్రపాడు కు చెందిన బాలిక కర్నూలు నగరం లోని ఒక బాలికల హైస్కూల్లో 10వ తరగతి చదువు తుంది. ప్రతిరోజు ఆటోలో పాఠశాలకు వచ్చి వెళ్ళేది. ఈ క్రమంలో ఆటో డ్రైవర్, అతని ఫ్రెండు ఇద్దరు కలిసి అమ్మాయికి మాయ మాటలు చెప్పి లోబరుచుకు న్నారు. గత సంవత్సర కాలంగా ఈ వ్యవహారం నడుస్తుంది. అయితే అమ్మాయికి గర్భం వచ్చింది. గర్భం దాల్చిన విషయం అమ్మాయి గుర్తించలేక పోయింది. తాజాగా కడుపు నొప్పి అనడంతో తల్లిదండ్రులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు కాన్పు సమయమని ప్రసవం చేశారు. మగపిల్లాడికి జన్మనిచ్చింది. ఈ విషయంపై బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా మైనర్ బాలిక కావడంతో ఫోక్సో కేసుగా నమోదు చేసే అవకాశం ఉంది.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం..!

**– గ్రామాల అభివృద్ధికి సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట**



**కొత్తపల్లి, మార్చి 30, ప్రభాతవార్తః** గ్రామీణ ప్రాంతాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రం కొత్తపల్లిలో టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్‌లతో కలిసి కొత్తపల్లి చెంచుగూడెంలో రూ.77.50 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ కింద నిర్మించిన వాటర్ ట్యాంక్ పైపులైన్ మోటర్ ఇంటింటి కనెక్షన్ ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో రూ.1.17 కోట్లతో నిర్మించి సీసీ రోడ్లు, రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామసచివాలయం రూ.23 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కొత్తపల్లి మండలం అభివృద్ధిలో అమడదూరంలో ఉందని మండల అభివృద్ధి ప్రత్యేక దృష్టిసారించి ఎప్పుడు లేనివిధంగా మండలానికి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో మేరి, డిప్యూటి



తహశీల్దార్ అరుణ, ఆర్‌డబ్ల్యుఎస డీఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ ఎస్ఎండి జుబేర్, పంచాయితీరాజ్ ఏఈ మద్దిలేటి, ఏవో అమీరున్నీసా బేగం, టీడీపీ సీనియర్ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, మండల కో క్లస్టర్ ఇంచార్జ్ అమర్నాద్ యాదవ్, మాజీ మండల కన్వీనర్ జడ్ వెంకటరెడ్డి, నాయకులు జహరుల్లా, మోహన్‌యాదవ్, జిఎండి రఫీ, అయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధానికి మేము వ్యతిరేకం కాదు..!

**– ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**



**ఆలూరు,మార్చి 30,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమరావతి రాజధానికి మేము ఎప్పుడు వ్యతిరేకం కాదని ఆలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బూసినే విరుపాక్షి అన్నారు. సోమవారం స్తానిక ప్రభుత్వ వసతి గృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు అమరావతిలో ఇప్పటి వరకు అభివృద్ధి పనులు జరగలేదని, సి.ఎం. చంద్రబాబునాయుడు ఏడేళ్ళుగా ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఒక్క శాశ్వత భవనం కాని రోడ్డు కాని వేయలేదని ఆయన విమర్శించారు. ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ మాటలు తప్ప ఆలూరు అభివృద్ధికి ఎలాంటి ప్రయత్నం చేయడంలేదన్నారు. తమ నాయకుడు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గురించి ఎవరైన తప్పుగా మాట్లాడితే క్షమించేదిలేదని, రాజధాని పేరుతో కూటమి నాయకులు ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమ గురించి పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, జిల్లా నాయకులు భాస్కర్‌నాయుడు, అరికేర వెంకటేశ్వర్లు, యువనాయకులు కోట్టాలరాజు, వార్డ్ మెంబరు వరుణ్‌రాజు పాల్గొన్నారు.

## వేసవి పశులను సంరక్షించుకోండి



**కోవెలకుంట్ల, మార్చి 30, ప్రభాతవార్త :** వైసవి కాలం వచ్చిందటే చాలు పశువులకు వ్యాదులు సక్రమిస్తాయని వాటికి సకాలంలో వైద్యము చేయించి రక్షించుకోవాలని కోవెలకుంట్లసింగిల్‌విండో అద్యక్షులు గువ్వల సుబ్బారెడ్డి (పొట్టిపాడు) పిలుపు నిచ్చారు. సోమవారము మండల పరదిలోని లింగాల గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటి అద్వర్యం లో పశువులకు నట్టల నివారణ మందులను వేశారు. సింగిల్ విండో అద్యక్షుల మాట్లాడుతూ రైతులకు గేదెల,ఎద్దులు స్కేహసంబందము కలిగినవి వాటిని కాపాడు కోవా లని అయన చెప్పారు. లింగాల గ్రామంలో 28 మంది రైతులకు సంబందించిన 30 పశువులకు 6 లేగదూడలకు 138 మేకలు, గొర్రెలకు మందులు పంపినీ చేవామన్నారు. మార్కెట్ కమిటి చైర్మన్ మదులత,కోవెలకుంట్ల వెటనరీ ఎడిఎ.కిశోరు సంజామల వెటనరీ డాక్టరు కృష్ణకుమారు, బిజినవేలు వెటనరీ డాక్టరు నవీన్, కులగొట్ల వెటనరీ డాక్టరు విజయ్‌నాయక్ లింగాల గ్రామస్తులు నాయుడు ప్రతాపరెడ్డి కమిటి సెక్రటరీ నారాయణ స్వామిపర్యవేక్షకులు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంగమేశ్వరానికి పెరిగిన భక్తుల తాకిడి

**కొత్తపల్లి, మార్చి 30, ప్రభాతవార్తః** రెండు తెలుగు రాష్ట్రాల నుండి సప్తనదులు సంగమేశ్వరానికి భక్తుల తాకిడి పెరిగింది. నది జలాల నుండి ఆలయం పూర్తిగా బయటపడి బురద అరిపోయి అనువుగా రహదారి ఏర్పడడంతో భక్తులు తరలివస్తున్నారు. సోమవారం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ కృష్ణజలాలలో సంగమేశ్వరునికి జలాభిషేకం, కుంకుమార్చ మహామంగళహారతి వంటి పూజలు నిర్వహించారు. భక్తులు వేపదార శివలింగం దర్శించుకొని కాయకర్పూలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## అన్నప్రసాదానికి విరాళం



**మహానంది, మార్చి 30, ప్రభాతవార్తః** మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళం అందజేశారు. సోమవారం నంద్యాలలోని నూనెపల్లెకు చెందిన కొడాలి లక్ష్మీనారాయణ ఆలయ సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డికి రూ.10,500 నగదును భక్తితో అందజేశారు. దాతను కండువాతో సన్మానించి బాండ్ స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## ప్రజాశ్రేయస్సే బిజెపి లక్ష్యం



**పాములపాడు, మార్చి 30, ప్రభాతవార్తః** దేశ ప్రజల శ్రేయస్సే బిజెపి లక్ష్యమని బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. పాములపాడు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీ ఆధ్వర ్యంలో కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాల గురించి పండిట్‌దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాఅభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అభిరుచి మధు హాజరయి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధిని అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి నాయకులు చల్లా దామోదర్‌రెడ్డి, రవికుమార్, మురళీధర్‌రెడ్డి, ఆశ్వనీ కుమార్, శంకర్ గౌడ్, గోపాలకృష్ణయ్య పాల్గొన్నారు.

## పతకాలు సాధించిన కెవిఆర్ డిగ్రీ కళాశాల



**కర్నూలు విద్య, మార్చి 30, ప్రభాతవార్తః** జిల్లాస్థాయి ఉషూ పోటీల్లో కెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పతకాలు సాధించారు. ఈనెల 27న కిడ్స్ వరల్డ్ రోశయ్య కమ్యూనిటీహాల్ జరిగిన ఉషూ పోటీల్లో కెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు 32 పతకాలు సాధించిన సందర్భంగా కళాశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి మాట్లాడుతూ పతకాలు సాధించిన విద్యార్థినిలను అభినందిస్తు చదువుతో పాటు ఉషూ మార్షల్ అర్ట్స్ నేర్చుకోవడం వల్ల మహిళల ఆత్మరక్షణకు ఎంతో తోడ్పడుతుందన్నారు. ప్రతిఒక్కరు తప ్పకుండా అభ్యాసం చేయాలన్నారు. పతకాలు సర్టిఫికెట్లు అందజేశారు. క్లస్టర్ యూనివర్సిటి ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్, హాస్టల్ డిప్యూటి వార్డన్ ఏ జయలక్ష్మీ మాస్టర్ టీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారం..!



**హొళగుంద, మార్చి 30, ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమం మండలంలోని ఎల్లార్తి గ్రామంలో సోమవారం ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ పంపిణీతో లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు చూసి ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎల్లార్తి గ్రామంలో నిర్వహించిన ఇళ్ల పంపిణీ కార్యక్రమం ప్రజల్లో ఆనందాన్ని నింపిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహ పథకం కింద మొత్తం 2,50,893 మంది లబ్ధిదారులకు ఇళ్లను అందించడం ద్వారా వారి కలలను సాకారం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపెద్దలు పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలను అందజేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో స్థిరత్వం, భద్రతను ప్రభుత్వం కల్పిస్తోందని వారు తెలియజేశారు. ఇల్లు పొందిన కుటుంబాలు ఆనందంతో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఇప్పటివరకు అద్దె ఇళ్లల్లో ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు మా సొంతింటి కల నిజమైందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఎంపీడీఓ విజయలలిత, సొసైటీ సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ నిజాముద్దీన్, టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, హౌసింగ్ డీఈ విజయ్‌కుమార్, టీడీపీ నాయకులు అబ్దుల్‌సుభాన్, ఏఈ గోపీనాథ్‌వర్మ, బంధప్ప, సర్దార్ దర్గప్ప, ఎంపీటీసీ బసప్ప, శేషప్ప, శంకర్, దుర్గప్ప, మహబూబ్‌బాషా, వలిబాషా, సవారప్ప, మల్లికార్జున, జాకీర్, నభిరసూల్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## 35 సంవత్సరాల స్మృతులు..



**కర్నూలు ఆస్పటల్, మార్చ్ 30, ప్రభాతవార్త :** కర్నూలులోని సెంట్ మేరీస్ హై స్కూల్‌లో 1990-91 సంవత్సరాల్లో చదివిన పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాల తర్వాత ఒకచోట చేరి ఆనందోత్సాహాలతో కలుసుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత పాత స్నేహితులను కలుసుకోవడం ఎంతో సంతోషకరమని వారు భావోద్వేగంగా తెలిపారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పరామర్శించుకుంటూ, గత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 90 మంది విద్యార్థుల్లో 52 మంది ఒకచోట చేరడం అరుదైన విషయమని పేర్కొన్నారు. 35 ఏళ్ల తర్వాత ఈ కలయిక తమకు అదృష్టకరమని అన్నారు. వచ్చే సంవత్సరం మరింత పెద్ద స్థాయి లో అందరిని సహచరులను ఒకచోటికి తీసుకురావడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తార నాథ్, శీను, సిద్ధు, జిత్తు రవి లక్ష్మీనారాయణ ముఖ్య పాత్ర పోషించగా, వారిని అందరూ అభినందించారు.

## అమరావతి పేరుతో అబద్ధపు డ్రామాలు

**: మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి**



**క్రిష్ణగిరి, మార్చి 30, ప్రభాతవార్త :** అమరావతి రాజధాని పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అబద్ధపు డ్రామాలకు తెరలేపారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు.సోమవారం మండల కేం ద్రమైన క్రిష్ణగిరిలో వైసీపీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హమీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు.అమరావతి రాజదానికి ఎ వరు అడ్డుపడుచున్నారో,ఎవరు వ్యతిరేకిస్తున్నారో ఎందుకు అసెంబ్లీలో తీర్మాణం చేయాల్సి వచ్చిందో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయకుండా మరలా భూమిని ఎందుకు సేకరిస్తున్నారని నిలదీశారు.ఇంత వరకు తీసుకున్న భూముల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండానే మరలా భూములు కావాలని అంటున్నారు.ఈ భూములు మీ బినామీలకు కూటమి నాయకులకు దోచిపెట్టడానికి అన్నా రు.2028 లోపు రాజదాని నిర్మాణం పూర్తిచేస్తామని డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు.మూడు పంటలు పండే భూములను అప్పనంగా తన అనుమాయులకు కేటాయిస్తూ రైతు లను బికారులు చేస్తున్నారని ఆరోపించారు.ఈ సమావేశంలో మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి,జిల్లా కమీటీ నాయకులు సర్పంచులు,యం.పి.టి.సి సభ్యులు మండల కమీటీ నాయకులు,ఉపాధ్యాక్షులు పాల్గొన్నారు.

## వైసిపి అంటే.. టిడిపికి భయం..!

**: ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి**



**డోన్, మార్చి 30, ప్రభాతవార్త :** వైసిపి అంటే టిడిపి కి భయం పుట్టుకొచ్చిందని డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి అన్నారు సోమవారం వైసిపి కార్యాలయం నందు వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి కి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకం కాదని అమరావతి రాజధాని అని చెప్పిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు అధికారంలో ఉన్న కూడా మీరెందుకు అభివృద్ధి చేయడంలో విఫలమవుతున్నారు అమరావతి రాజధాని అభివృద్ధి చేసి చూపించాలి కదా అలా కాకుండా 2029 లో వైసీపీ ప్రభుత్వం వస్తే రాజధాని ఎక్కడ మారుస్తారో అనే భయం పుట్టు కొని అమరావతి రాజధానిని ఎవరు మార్చకూడదని అసెంబ్లీలో తీర్మానం చేయడం మంచిదే అయితే తీర్మానం చేసే ముందు మేము ఇంకా మూడు సంవత్సరాలు అధికారంలో ఉంటాము కదా అప్పటి లోపల రాజధాని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలకు చూపించచ్చు కదా అలా కాకుండా రాష్ట్ర రాజధాని ముసుగులో అవినీతి అక్రమాలు పాల్పడడానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు 2028 లోపల రాజధాని పూర్తి చేస్తామని చెప్పుకొస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి చేస్తే సంతోషిస్తామని పేర్కొన్నారు రైతుల సమస్యలను పక్కదారి పట్టించడానికి ప్రయత్నాలని హేళన చేశారు అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది ఎవరు అడ్డుపడ్డారు ఎవరు వ్యతిరేకించారు ఈ ప్రశ్నలకు ప్రభుత్వం నికి సమాధానం లేదు ప్రజలను మభ్యపెట్టి డ్రామా చేస్తున్నారని విమర్శించారు రాజధాని కంటే అవినీతి ముఖ్యం చంద్రబాబు నాయుడుకి రాజధాని పేరుతో సంపద సృష్టించడం తన అనుచరుల బినామీలకు లాభం చేకూర్చడమే అసలు ఉద్దేశం అని విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని అభివృద్ధి కొరకు చేస్తున్న అప్పుల గురించి ప్రజలకు తెలియజేయాల్సి ఉంది అయినా చంద్రబాబు నాయుడు మాటకు కట్టుబడి ఉండి 2028 కల్లా రాజధాని పూర్తి చేసి చూపించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ జడ్పిటిసి బద్దల రాజ్ కుమార్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ మండల అధ్యక్షులు సోమేష్ యాదవ్ చంద్ర దొరపల్లి చిరంజీవి నాగేంద్ర కుమ్మరి రాజు రవి గౌడ్ ఇంద్రనగర్ గడ్డం సురేష్ వెంకట నాయన పల్లి రాజు దార ప్రతాప్ రెడ్డి ఎల్ఈశ్వర్ పాల్గొన్నారు.

## వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి..



**డోన్, మార్చి 30, ప్రభాతవార్త :** డోన్ నియోజకవర్గం లో వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డోన్ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు వి నాగరాజ్ కోరారు సోమవారం తన కార్యాలయం నందు ఏర్పాటుచేసిన వడ్డెర్ల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం లో దాదాపు 25 వేల ఓటర్లు వడ్డెర కులస్తులు ఉన్నారని కేవలం రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకు కోసమే వడ్డెరలను వాడుకుంటున్నారని విమర్శించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ ఎన్నికల్లో అయితే నేమి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో కూడా వడ్డెర్లకు ప్రాధాన్యత కల్పించి రాజకీయ భవిష్యత్తు కల్పించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ ఎన్నికల్లో డోను బేతంచెర్ల లలో వడ్డెర్లకు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు ఇరు పార్టీలు కలిసి 10 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు అలా కాదు అనుకుంటే మాత్రం వడ్డెర్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో నిలబడి వడ్డెర సత్తా చూపిస్తామని హెచ్చరించారు అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డెర్లకు సముచిత స్థానం కల్పిస్తున్నామని చెప్పిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం అదికారం లోకి వచ్చిన తర్వాత వడ్డెర్లకు గుర్తింపు తీసుకువచ్చిందని అదేవిధంగా వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వ లాంఛనాలతో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40 లక్షల మంది ఓటర్లు ఉన్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలలోలను గుర్తించి స్థానిక ఎన్నికల్లోను మున్సిపల్ ఎన్నికలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు ఎల్ల స్వామి చిన్న మద్దిలేటి రాముడు మహారాజు లక్ష్మీనారాయణ రంగస్వామి రమణ బాబు తిమ్మాపురం సూర్యచంద్ర తిమ్మాపురం సురేష్ రామాంజనేయులు కొండ పేటవెంకటేష్ షేక్షావలి పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు రావడం మరింత బాధ్యత పెంచింది



**డోన్, మార్చి 30, ప్రభాతవార్త :** దివంగత నేత చదలవాడ ఉమేష్ చంద్ర ఐపిఎస్ 60 వసంతాలు సందర్భంగా వారి జ్ఞాపకం అవార్డు పొందడం చాలా సంతోషంగా ఉందని నంద్యాల జిల్లా డోన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళ కానిస్టేబుల్ చంద్రమ్మ అన్నారు ఆదివారం తెనాలిలోని ఉమేష్ చంద్ర ఐపిఎస్ 60వ జయంతి సందర్భంగా లీగల్ ఐజి ఆకే రవికృష్ణ చేతుల మీదుగా అవార్డు పొందడం చాలా గర్వంగా ఉందని అవార్డు వల్ల మరింత బాధ్యత పెరిగిందని చంద్రమ్మ తెలిపారు శ్రమకు తగ్గ ఫలితం లభించినందుకు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు రాయలసీమ జోన్ లోనే డోను కు చెందిన మహిళ కానిస్టేబుల్‌కు రావడం చాలా సంతోషంగా ఉందని అర్బన్ సీఐ ఇంతియాజ్ భాష రూరల్ సీఐ రాకేష్ ఎస్ఐలు శరత్ కుమార్ రెడ్డి నరేంద్ర కుమార్ మమత నాగరాజు జగన్నాథ్ నాయక్ ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ పోలీసులు తోటి మహిళా పోలీసు మహిళా కానిస్టేబుల్ చంద్రమను అభినందించారు.

## మెగా జాబ్ మేళాలో 60 మంది ఉద్యోగాలు



**ఆళ్లగడ్డ, మార్చి 30, ప్రభాతవార్తః** పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించి మెగా జాబ్ మేళాలో 60 మంది ఉద్యోగాలు లభించాయి. జాబ్ మేళాకు సుమారు 300 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా దాదాపు 15 కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈజాబ్‌మేళాలో మొత్తం 60 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ చేతుల మీదుగా జాబ్ శాంక్షన్ లెటర్లు అందజేశారు. అనంత విద్యాసంస్థల అధినేత అనంతరామసుబ్బారెడ్డి, కంపెనీల అధినేతలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఆయిల్ గ్యాస్ సర్వే



**రుద్రవరం,మార్చి 30, ప్రభాతవార్తః** మండల పరిధిలోని అప్పనపల్లె, గోనంపల్లె గ్రామాల్లో ఆయిల్, గ్యాస్, పెట్రోల్ నిక్షేపాలను గుర్తించేందుకు ముమ్మరంగా పనులు చేపట్టారు.సర్వేచేస్తున్న సిబ్బంది మాట్లాడుతూ ఆయిల్ గ్యాస్ పెట్రోల్ సర్వే చేసిన వివరాలను ఢిల్లీకి పంపుతున్నామని వారు తెలిపారు.ఈ ఆయిల్ గ్యాస్ పెట్రోల్ నిక్షేపాలు తమ గ్రామాల్లో ఉన్నట్లుతెలితే తాముఎంతోపుణ్యం చేసుకున్నవారమని అయా గ్రామాల్లోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్న ఈ ఆయిల్ గ్యాస్ పె ట్రోల్ నిక్షేపాలు మనప్రాంతంలో పడితే మన ప్రాంతంఅభివృద్ధి చెందుతామని అయాగ్రామాల రైతులు సంతోషంవ్యక్తం చేశారు.

## లోకాయుక్త.. వార్షిక నివేదిక సమర్పణ

**(మొదటి పేజీ తరువాయి ) :** వీటిలో 3,654 ఫిర్యాదులను పరిష్కరించి కేసుల పెండెన్సీని గణనీయంగా తగ్గించారు. ఫిర్యాదులలో అధిక శాతం రెవెన్యూ శాఖకు సంబంధించినవిగా గుర్తించారు. లోకాయుక్త జోక్యంతో దుర్వినియోగమైన రూ.15.29 కోట్ల ప్రజాధనం తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయబడింది. ఖనిజ ఆదాయం, స్టాంపు డ్యూటీ, లైబ్రరీ సెస్సు, గ్రామీణాభివృద్ధి నిధులు వంటి విభాగాలలో ఈ వసూళ్లు సాధించబడ్డాయి. అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సంస్థ సిఫార్సు చేసింది. ఇందులో ఉద్యోగాల నుండి తొలగింపులు, జరిమానాలు విధించడం వంటి చర్యలు ఉన్నాయి. అనుమతి లేకుండా గైర్హాజరైన వైద్యులను కూడా ఉద్యోగాల నుండి తొలగించేందుకు సూచనలు ఇచ్చింది. సూమోటో అధికారాలను వినియోగిస్తూ వలస కార్మికులు, కర్షకుల పిల్లల సంక్షేమం, ప్రజారోగ్యం, విద్యార్థుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలలో లోకాయుక్త జోక్యం చేసుకుని పరిష్కార మార్గాలను సూచించింది. అలాగే భూపరిహారం, ఎక్స్ గ్రేషియా చెల్లింపులు, భూవివాదాలు వంటి దీర్ఘకాల సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించింది. తక్కువ బడ్జెట్‌తో పనిచేస్తూనే అవినీతి నియంత్రణలో సమర్థవంతమైన స్వతంత్ర వ్యవస్థగా లోకాయుక్త కొనసాగుతోందని నివేదికలో పేర్కొన్నారు. సంస్థ సిఫార్సులను అమలు చేయడంలో సహకరించిన ప్రభుత్వ విభాగాలకు ఉపలోకాయుక్త పి. రజని కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకత, నైతికత, సుశాసనాన్ని మరింత బలోపేతం చేయడానికి లోకాయుక్త సంస్థ కట్టుబడి ఉందని ఆమె పునరుద్ఘాటించారు.

## కష్టానికి ఫలితం రాక.. ప్రాణం కోల్పోయిన.. రైతు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కుమార్తె బోయ మహాలక్ష్మితో 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి వీరేశమ్మ (8), వీరేష్ (6), వీరేంద్ర (3) అనే ముగ్గురు చిన్నారులు ఉన్నారు.మారెప్పకు సొంతంగా 2.5 ఎకరాల భూమి ఉండగా, పొలంలో రెండు బోర్లు ఉండటంతో అదనంగా మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేసేవాడు. అయితే పంటలు సరిగా రాకపోవడం, ఖర్చులు పెరగడం వల్ల అప్పులు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో కుటుంబంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని అతని తల్లిదండ్రులు తెలిపారు. అప్పుల ఒత్తిడి, కుటుంబ కలహాలు తట్టుకోలేక ఈ నెల 26వ తేదీన మారెప్ప గడ్డి మందు తాగాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. "పొలం కోసం అప్పులు చేసి చివరకు ప్రాణాలు కోల్పోయాడు.. మా పిల్లలను అనాథల్ని చేసి వెళ్లిపోయాడు" అంటూ కుటుంబ సభ్యులు రోదించిన దృశ్యాలు హృదయ విదారకంగా మారాయి. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తండ్రిని కోల్పోయిన ముగ్గురు చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారగా, గ్రామస్తులు కంటతడి పెట్టారు. రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, అప్పుల ఒత్తిడి, కుటుంబ సమస్యలు కలిసి ఇలాంటి విషాదాలకు దారితీస్తున్నాయని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, సమాజం కలిసి రైతులకు మద్దతుగా నిలవాలని కోరుతున్నారు.

## గూళ్యంలో గోల్డ్ మాఫియా.. సైబర్ నేరగాళ్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నగలు దాదాపు ఆరు తులాల బంగారం మెడికల్ షాపు యజమానికి రూ.2 లక్షలకు తాకట్టు పెట్టారు. బంగారం తాకట్టు పెట్టిన బాధితుడు ఆరు నెలల తర్వాత బంగారం వడ్డీ వ్యాపారి దగ్గరకు వెళ్లి నేను తీసుకున్న అప్పు చెల్లిస్తాను, నా బంగారం ఇవ్వాలని బాధితుడు అడిగాడు. అయితే ఆ వ్యాపారిని బంగారం లేదు అని బాధితుడిని బెదిరించాడు. బాధితుడు వెంటనే హాలహర్వి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయినా తనకు న్యాయం జరగలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గూళ్యం గ్రామంలో అనుమతి లేకుండా గోల్డ్ ఫైనాన్స్ ఇస్తూ అధిక వడ్డీలు వసూళ్లు చేయడమేగాకుండా బంగారం లేదని ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. బంగారం వడ్డీ వ్యాపారులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని ప్రజలు విమర్శిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతి లేకుండా గోల్డ్ ఫైనాన్స్ ఇస్తూ అధిక వడ్డీ వసూళ్ల చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



**బాధితులకు న్యాయం చేస్తాం**

**– ఎస్ఐ ఈశ్వరరావు :** గూళ్యం గ్రామంలో బంగారు వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. బాధితుల బంగారం తాకట్టు పెట్టిన విషయం తమదృష్టికి వచ్చింది. బంగారం వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. బాధితులకు న్యాయం చేస్తాం

## జిజిహెచ్ కర్నూలులో అవినీతి ఆరోపణలు..!?

**– విచారణకు కలెక్టర్‌కు వినతి**



**కర్నూలు హాస్పిటల్, మార్చ్ 30, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిజిహెచ్) కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసారు. 2009 నుండి పనిచేస్తున్న ఒక సీనియర్ సహాయకుడు బదిలీ అయినప్పటికీ, అనధికారికంగా కార్యాలయ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ కొనసాగుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పర్యవేక్షకుల మద్దతుతో ఇప్పటికీ ప్రభావం చూపుతున్నాడని ఆరోపించారు. కొన్ని కంపెనీలకు అనుకూలంగా కొనుగోలు ఉత్తర్వులు జారీ చేయడం, కమిషన్లు తీసుకోవడం వంటి అవకతవకలు జరుగుతున్నాయని ఫిర్యాదు దారులు తెలిపారు. కార్యాలయంలో అనధికారికంగా వ్యక్తులను పనిచేయించడం, మందుల కొనుగోళ్లలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగ నియామకాలలో కూడా అన్యాయం జరిగి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు నష్టం కలిగిందని ఆరోపించారు. అదేవిధంగా ఆసుపత్రిలో , సెక్యూరిటీ, స్ట్రెచర్ సిబ్బంది కొరత కారణంగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో పర్యవేక్షణ లేకపోవడం, అంబులెన్స్ సేవలు సరిగా అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను కూడా ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయి విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## గ్రామస్థుల ఫిర్యాదు అధికారుల విచారణ

**– విచారణ చేస్తున ్న ఎంపీడివో ఏపీడి**

**రుద్రవరం, మార్చి 30, ప్రభాతవార్తః** మండలంలోని శ్రీరంగాపురం గ్రామాలో ఉపాధి హామి పథకం ఫీల్డ్‌అసిస్టెంట్ విశ్వనాథ్‌రెడ్డిపై గ్రామస్థుల ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేశారు. సోమవారం ఉపాధి ఏపీడి సాంబశివరావు, ఎంపీడీవో భాగ్యలక్ష్మీ, ఏపీఎం గౌరిబాయి, ఫీల్డ అసిస్టెంట్‌పై విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన కొందరు ఉపాధి హామి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న విశ్వనాథ్‌రెడ్డి వికలాంగుల పెన్షన్ తీసుకుంటూ ఉపాధి హామిపథకంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారంటూ నంద్యాలలోని ప్రజా సమస్యల పరిష్కారవేదికలో గ్రామస్థులు అతనిపై ఫిర్యాదుచేశారన్నారు. దీంతో అధికారులు విచారణ చేసి నివేదికను అందజేయాలని ఉన్నతాధికారులు అదేశించడంతో సోమవారం అధికారులు విచారణ చేశారు. ఈ విచారణలో ఉపాధి ఈసీ సుబ్బన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్స్‌ను రద్దుచేయాలి

**– ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి**




**కర్నూలు మున్సిపల్, మార్చి 30, ప్రభాతవార్తః** కేంద్రంలో ఉండే నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులు, ఉదో ్యగ భద్రత హరించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప తెలిపారు. సోమవారం ఆయన జిల్లా ఏఐటీయుసి కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 28, 29 తేదిల్లో ఆలూరు పట్టణంలో 21వ జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈసభల్లో కార్మికుల హక్కులు, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అనేక అంశాలపై చర్చించి చేసిన తీర్మానాలు విలేఖరుల సమావేశంలో వివరించారు. స్వాతంత్ర్య పూర్వం నుండి కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, సంక్షేమ పథకాల అమలు కోసం కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి 29 కార్మిక చట్టాలను మోధీ ప్రభుత్వం వాటిని రద్దుచేసి 4 లేబర్ కోడ్ ్స అమలు చేసి యాజమాన్యాలకు లాభాలు వచ్చేవిధంగా కుట్రచేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఏప్రిల్ 26 నుండి 28 వరకు తిరుపతిలో ఏఐటీయుసి రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏఐటీయుసీ 21వ జిల్లా మహాసభల సందర్భంగా జిల్లా నూతన కమిటీని 69 మంది కౌన్సిల్ సభ్యులను, 15 మంది జిల్లా ఆఫీస్ బేరర్స్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కార్యదర్శి ఎస్ మునెప్ప తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా ఎస్ కృష్ణయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్ మునెప్ప, కోశాధికారిగా బి వెంకటేష్ తదితరులను ఎన్నుకున్నారు. సమావేశంలో ఎన్ మనోహర్, మాణిక్యం, నగర అధ్యక్షకార్యదర్శులు చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో.. స్కూటర్ డీ..

**– రచ్చుమర్రి వ్యక్తి మృతి**



**మంత్రాలయం, మార్చి 30, ప్రభాతవార్త;** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పింజరి షేక్షావలి(40) అనే వ్యక్తి తన సొంత పని నిమిత్తం స్కూటర్‌పై ఎమ్మిగనూరుకు వెళ్తున్న సమయంలో నందవరం మండలం ముగతి గ్రామం వద్ద ఓ ఆటో ఎదురుగా వస్తూ ఢీకొంది. ఈ సంఘటనలో పింజరి షేక్షావలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతిచెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య దస్తగిరమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# వసంతోత్సవంతో అత్యంత వైభవంగా ముగిసిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి వారల తిరుణాల..!

: శ్రీలక్ష్మిచెన్నకేశస్వామి తిరునాల శాంతియుతంగా జరిగేందుకు చర్యలు చేపట్టిన ముచ్చుమర్రి ఎస్ఐ

**పగిడ్యాల, మార్చి 30, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండల కేంద్రమైన పగిడ్యాలలో వెలసిన శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి వారల తిరునాల సోమవారం వసంతోత్సవంతో వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సమీప గ్రామాల ప్రజలు పాల్గొని రంగులు చల్లుకుని ఆనందోత్స వాలలో మునిగితేలారు. ఈనెల 27న స్వస్తి శ్రీపాభనామ సంవత్సరంఉత్తరాయణం వసంత రుతువు చైత్రమాసశుద్ధ నవమీ శుక్రవారం మధ్యాహ్నం లభిజిత్ లగ్న శుభపుష్కరాంశము నందు శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామివారల, శ్రీసీతారాము ల కళ్యాణమహోత్సవం కన్నులపండుగా జరిగింది. సమీప గ్రామల ప్రజల అత్యధిక సంఖ్యలో హజరు కావడంతో ఆలయ ప్రాంగణం జనంతో కిక్కిరి పోయింది. స్వామివారల కళ్యాణమహోత్సం అనంతరం కీ.శే.పుల్యాల రామచంద్రారెడ్డి, కీ.శే. పుల్యాల చరణ్‌రెడ్డి జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు అన్నదానం చేశారు. సాయంత్రం సాయి నృత్య కళాశాల చిన్నారుల నృత్యప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. సాయంత్రం 6.30 గంటలకు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామివారల రథోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిలకించేందుకు సమీపగ్రామాల ప్రజలు తండోపతండాలు మహిళలు కాయకర్పూరం సమర్పించేందుకు రావడంతో పురవీధులు జనంతో కిట కిట లాడిపోయాయి. 29న సాయంత్రం పారువేట ఉత్సవం అనంతరం రాత్రి ఆంజనేయస్వామివారల ఆలయం ఆవరణంలో " రేలా రేలా, జబర్ధస్ " కార్యక్రమంలో కళాకారుల నృత్యప్రదర్శనకు సమీప గ్రామాల నుండి జనం ఇసుకవేస్తే రాలనంత జనం వచ్చారు. 30 ఉదయం వసంతోత్సవంతో తురుణాల వైభవంగా ముగిసింది. తిరునాలను పురష్కరించుకుని ఆంధ్రకర్నాటక పొట్టేళ్ల పందెం పోటీలను గ్రామరైతు కమిటీ సభ్యులు బొగ్గుల దామోదరరెడ్డి, రాయపు వెంకటరామిరెడ్డి, బొబ్బిటి నాగేశ్వరరెడ్డి, పెద్దిరెడ్డిగారి భాస్కరెడ్డి గ్రామపెద్దలు ప్రారంభించారు, అంతరాష్ట్ర న్యూక్యాటగిరి 6పళ్ళ వృషభరాజముల బలప్రదర్శన పోటీలను జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న దాతలు గ్రామరైతు కమిటీ సభ్యులు ప్రారంభించారు. విజేతలైన పొట్టేళ్ల యజమానులకు దాతలు నగదు బహుమతులను ప్రధానం చేశారు. పగిడ్యాల శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వాములవారల తిరుణాల సందర్భంగా ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఆత్మకూరు డిఎస్‌పి రామాంజులునాయక్ సూచనల మేరకు నందికొట్కూరు రూరల్‌సిఐ టి.సుబ్రమణ్యం పర్యవేక్షణలో ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర, ఎఎస్ఐ గణముల సుబ్బారావు పోలీస్ సిబ్బందితో భారీ బందో బస్తు నిర్వహించారు. దీంతో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకపోవడం తోపాటు శాంతియుతంగా శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామివారల తిరుణాల ముగియడంతో పోలీస్‌లు, గ్రామరైతు కమిటీ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# దత్తత తీసుకుందాం.. ధైర్యనిద్దాం..!

– ఎమ్మెల్యే కె.ఈ. శ్యామ్‌కుమార్




**పత్తికొండ,మార్చి 30,ప్రభాతవార్త:** దత్తత తీసుకుందాం..ధైర్యంనిద్దాం, చంద్రబాబుపాలనలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలబెదుదాం అని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక టి.టి.డి. కాళ్యాణ మండపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని ఎల్‌ఈడి ద్వారా పి.4 కార్యమాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే తిలకించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల్లో నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకొని బంగారు కుటుంబాలుగా మలుద్దామని బడుగు బలహీన వర్గాల కుటంబాల్లో ధైర్యాన్ని భరోసాని నింపుద్మాని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా పి.4 కార్యక్రమాన్ని ప్రబుత్వం ఏర్పాటు చేసి అమలు పరుస్తుందన్నారు. పి.4 ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమన్నారు. 2047 నాటికి జీరో పేదరికం ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పడమే టిడిపి లక్ష్యం అన్నారు. సామాన్య ప్రజలు , ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యంలో ముందుకు వెళ్లే కార్యక్రమాన్ని సూక్ష్మంగా పి.4 అని నామకరణం చేయడం జరిగిందన్నారు.టిడిపి జిల్లా ఉపాధ్యాక్షుడు సాంబశివారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ అట్ల ప్రమోదర్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ మధుసూధన్‌రెడ్డి, తహాసిల్దార్ హుస్సేన్‌సాహెబ్, ఎంపిడివో కవిత, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామినహాల్‌లో మూడు గడ్డివాములు దగ్ధం

– రూ.2 లక్షలు ఆస్తి నష్టం



**హాలహర్వి, మార్చి 30, ప్రభాతవార్త;** మండల పరిధిలోని కామినహాల్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం మూడు గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. కామినహాల్ గ్రామానికి చెందిన చంద్రన్న అనే రైతు పశువుల మేత కోసం వరిగడ్డిని కర్ణాటక నుంచి కొనుగోలు చేసి ఊరి చివరలో గడ్డివాములు వేసుకున్నాడు. అయితే సోమవారం మధ్యాహ్నం సమయంలో గడ్డివాములపై మంటలు వ్యాప్తి చెందాయి. ఇది గమనించిన స్థానికులు మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. మంటలు అదుపుగాక పోవడంతో ఆలూరు ఫైర్ ఇంజన్ సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం అందించారు. ఫైరింజన్ వచ్చే సరికి గడ్డివాములు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. చంద్రన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు. నష్టపోయిన రైతును ఆదుకోవాలని గ్రామస్తులు జనార్ధననాయుడు, దస్తగిరి కోరుతున్నారు.

# మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ



**మంత్రాలయం, మార్చి 30, ప్రభాతవార్త;** మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కురువ శీనును ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సోమవారం పరామర్శించారు. శీను గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే శీనును పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం నుంచి త్వరితగతిన కోలుకుని పార్టీకి విలువైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అవసరమైతే తప్పకుండా ఆదుకుంటామని హామీఇచ్చారు. వీరివెంట వైసీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి, ఇన్‌చార్జి విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, వీరారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కోలేమాబాషా, వీరనాగుడు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన రంగస్వామి, వెంకటేశ్వర్‌రావు



**పాములపాడు, మార్చి 30, ప్రభాతవార్త:** పాములపాడు మండలం భానుముక్కల గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర ్భంగా వృషభాలకు బండలాగుడు పోటీలు నిర్వహిం చారు. ఈపోటీల్లో బహుమతుల దాత చెంచు రంగస్వా మి, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావులు పోటీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో పండుగల సందర్భంగా ఎద్దుల పోటీలు నిర్వహించడం తెలుగు రాష్ట్రాల సాంప్రదాయం అని వాటిని గౌరవించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈపోటీల్లో మొదటి విజేతగా33 అక్షారెడ్డి అన్నారెడ్డి రాయవరం లింగాల నాగూర్ కర్నూలు రూ.80 వేలు, రెండవ బహుమతి రూ.60 వేలు విజేతగా అక్షారెడ్డి రాయవరం లింగాల నాగూర్ కర్నూలు, మూడవ బహుమతి రూ.40 వేలు బోయనేని పూర్విక్ భానుముక్కల గ్రామం నంద్యాల జిల్లా, నాల్గవ బహుమతి రూ.20 వేలు కామేస్‌రెడ్డి రాయవరం లింగాల నాగూర్ కర్నూలు. ఐదవ బహుమతి నాగేంద్రగౌడ్ రూ.10 వేలు తుడిచెర్ల గ్రామం నంద్యాల జిల్లా. అరవ బహుమతి రూ.8 వేలు నియ్యాల వెంకట నర్సయ్య ఎర్రగూడూరు నంద్యాల జిల్లా. బహుమతులతో పాటు మెమోంటోలను ప్రధానం చేశారు. ఈపోటీల నిర్వహణ శ్రీరామనవమి గ్రామకమిటీ సభ్యులు రాముచౌదరి బాలు నాయక్ నిర్వహించారు.

# మండలంలో నీటి సమస్యను పరిష్కారించాలి




**ఆస్పరి,మార్చి 30,ప్రభాతవార్త:** మండలంలోని 33 గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కారించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాలకృష్ణ, రంగస్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎంపిడివో కార్యాలయం వద్ద మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామాల్లో తాగునీటి సమస్య, డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల బారి నుంచి కాపాడాలని, అలాగే గ్రామాల్లో సీసీ రోడ్లు, కొత్త పించన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, ఉపాధి పనులను చేపట్టి వలసలను నివారించాలని, పెండింగ్ ఉపది బిల్లును వెంటనే చెల్లించాలని కోరుతు ఎంపిడివో గీతావాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సిపిఎం పార్టీ నాయకులు మసాల రవి, వీరశేఖర్‌రెడ్డి, వీరేష్, కృష్ణ, రంగన్న పాల్గొన్నారు.

# ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు 1 నుండి కళాశాల ప్రారంభం

**ఆస్పరి,మార్చి 30,ప్రభాతవార్త:** ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ సంవత్సరం లోకి వెళ్ళే విద్యార్థులకు ఏప్రిల్ 1వ తేదీ నుండి కళాశాల పునఃప్రారంభం అవుతుందని ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఏప్రిల్ 1 నుంచి 23వ తేదీ వరకు ఉదయం 8 నుండి 12.30 గంటల వరకు కళాశాల ఉంటుందన్నారు. విద్యార్థులకు కళాశాలలోనే మధ్యాహ్న భోజనం వసతి కూడా ఉంటుందని, ఏప్రిల్ 24 నుండి కళాశాలకు సెలవులు ఉంటాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

# భారీ బందోబస్తు మధ్య పంచాయతీ వేలాలు..

: ఈ సారి రూ.15.68 లక్షలు పంచాయతి ఆదాయానికి గండి...



**కోసిగి, మార్చి 30, ప్రభాతవార్త :** కోసిగి మేజరు గ్రామ పంచాయతీకి ఆదాయ వనరులైన వివిధ మార్కెట్ వేలాలకు సంబందించి భారీ పోలీసు బందోబస్తు మధ్యనవేలాలను నిర్వహించారు.. పంచాయతీ వేలాలు గత వారం రోజుల క్రితం వాయిదా పడింది.. దీంతో సోమవారం స్థానిక మేజరుపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సంజిపోగుఅయ్యమ్మ అధ్యక్షతన,డివిజనల్ పంచాయతీ అభివృద్ధి అధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలోనిర్వహించారు..2025-26 ఆర్థిక సంవత్సరంనకు సంబందించి కోసిగి పంచాయితీకి ప్రధాన ఆదాయ వనరులైన మార్కెట్ వేలాలు భారీ పోలీసు బందోబస్తు మధ్య పోటా పోటీగా జరిగాయి ఈ పంచాయతీ వేలాలకు సంబందించి పోటీతత్వం ఎక్కువగా ఉంటుందనే ఉద్దేశ్యంతో సిఐ మంజునాథ్,ఎస్ఐ రమేష్‌రెడ్డిల నేతృత్వంలో మంత్రాలయం సిఐ రామాంజులు, పెద్దకడబూరు ఎస్ఐ మారుతి, మాధవరం ఎస్ఐలతో పాటు 20 మంది పోలీసులను బందోబస్తుగా ఏర్పాటు చేసారు.. డిప్యూటి ఎంపిడీవో ఈశ్వరయ్య నిర్వహించిన ఈ వేలంపాటల్లో ఈ సారి పంచాయతీ ఆదాయం గణనీయంగా తగ్గింది..దీంతో సుమారు రూ.15.68 లక్షల వరకు ఆదాయం తగ్గింది.. ఇక వేలం పాటలలో మొదటిగా బండిమెట్టకు సంబందించి వేలం నిర్వహించగా ఈ వేలంపాటలో కొద్దిమంది వరకు మాత్రమే పోటీలో పాల్గొన్నారు..ఈ వేలం పాటను రూ.14.60లక్షలకు పెండెకంటి కోసిగయ్య(కప్పయ్య) కైవసం చేసుకున్నాడు..ఇదే బండిమెట్టను నిరుడు పోతుల మధు అనే పోటీదారుడు సుమారు రూ.27.20 లక్షలకు పాడుకున్నాడు..ఈ లెక్కన చూస్తే సుమారు రూ.12.20 లక్షలు పంచాయతీ ఆదాయానికి గండి పడినట్లు తెలుస్తోంది.. ఇక వారపు సంతను సైతం పెండెకంటి కోసిగయ్య(కప్పయ్య) లక్ష రూపాయలకు తీసుకున్నాడు..గతంలో ఇదే వారపు సంత మార్కెట్‌ను 4.55 లక్షలకు రణతిక్కయ్య అనే వ్యక్తి దీనిని కైవసం చేసుకోగ ఇప్పుడు కేవలం లక్షకు పాడడంతో సుమారు రూ. 3.55 లక్షల వరకు పంచాయతీకి గండి పడింది.. ఇక చిన్న కమేలను ఖలందర్ అనే వ్యక్తి రూ.30 వేలకు, పెద్ద కమేలాను సంజిపోగు తాయప్ప అనే వ్యక్తి 25 వేలకు వేలం పాడి కైవసం చేసుకున్నారు.. దీంతోపంచాయతీకి వేలం పాటల ద్వారా కేవలం రూ.16.15 లక్షలు మాత్రమే ఆదాయం సమకూరింది.. గతంతో పోలిస్తే రూ.31.43 లక్షలు కాగా ప్రస్తుతం అది కాస్తా రూ.16.15కు వరకు రావడంతో గతంలో కంటే రూ.15.68 లక్షలు పంచాయతికి గండి పడింది.. ఈ వేలం పాటలను దక్కించుకున్న వేలం పాటదారులు ఏప్రిల్ 1వ తేది నుండే తమ కార్యక్రమాలను ప్రారంభించుకోవచ్చని ఆదోని డివిజనల్ పంచాయతీ అధికారిణి తిమ్మక్క, డివిజనల్ పంచాయతి అభివృద్ధి అధికారి బాలకృష్ణయ్య, ఈవోపిఆర్డీ ఈశ్వరయ్యలు సూచించారు.. ఈ కార్యక్రమంలో కోసిగి మేజరు గ్రామ మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి, మాజీ జెడ్‌పిటీసీ తోవి రామకృష్ణ, వక్రాణి వెంకటేశ్వర్లు, హోళగుంద కోసిగయ్య, కొండనగేని వీరారెడ్డి, నాడుగేని మహదేవ, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. **భారీ పోలీసు బందోబస్తు:-** కోసిగి మేజరు గ్రామ పంచాయతీకి సంబందించి జరుగుతున్న పంచాయతీ వేలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ రమేష్‌రెడ్డి భారీ బందోబస్తును నిర్వహించారు.. సిఐ మంజునాథ్, మంత్రాలయం సిఐ రామాంజులు, ఎస్ఐలు మాధవరం, పెద్దకడబూరు ఎస్ఐలు, నలుగురు హెడ్‌కానిస్టేబుళ్లు పాల్గొన్నరు. స్వయంగా పంచాయతీ వేలాల్లో పాల్గొని వేలం పాట దారుల మధ్య ఎలాంటి వాగ్వాదాలు జరుగుకుండా చూసారు.. అలాగే బయట నుండి అదనపు జనాలను లోపలికి అనుమతించకుండ నియంత్రించడంతో వేలాలు ప్రశాంతగా జరిగాయి..

# అంతరాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన పగిడ్యాల వృషభరాజములు



**పగిడ్యాల, మార్చి 30,ప్రభాతావర్త :** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పగిడ్యాలలో వెలసిన శ్రీలక్ష్మి చెన్నకేశస్వామివారల తిరుణాల సందర్భంగా అంతరాష్ట్రస్థాయిలో వృషభరాజముల బలప్రదర్శన (6పళ్ళ) గ్రామరైతు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీపాఠశాల క్రీడామైదానంలో పోటీలను జెడ్పీటిసి పుల్యాల దివ్య ఆవివారం రాత్రి ప్రారంభించారు. పోటీలను తిలకించేందుకు సమీపగ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో రైతులు ప్రజలు పాల్గొన్నారు. గ్రామరైతు కమిటీ సభ్యులు రాయపు వెంకట్రామిరెడ్డి, బొబ్బిటి నాగేశ్వరరెడ్డి, బొగ్గుల దామోదరరెడ్డి, పెద్దిరెడ్డి భాస్కరెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకరగౌడు,రైలు గ్రామపెద్దలు దాతలు తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలైన వృషభరాజముల యజమానులకు నగదు బహుమతులను అందజేయడం జరిగిందనీ సోమవారం గ్రామ రైతుకమిటీ సభ్యులుతెలిపారు. ఈ పోటీలలో 8 జతల వృషభరాజములు పాల్గొన్నాయి. నంద్యాలజిల్లా మండలకేంద్రమైన పగిడ్యాల పుల్యాల నాగిరెడ్డికి చెందిన వృషభరాజములు 15 నిముషాలకు 6000 అడుగుల దూరం బండను లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా గోస్పాడు మండలం సాంబవరం జూపల్లె ప్రభాకరెడ్డికి చెందిన వృషభరాజములు 5572.4 అడుగుల దూరం లాగి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. నంద్యాల జిల్లా గోస్పాడు మండల సాంబవరంకు చెందిన జూపల్లె ప్రభాకరెడ్డి, మార్కాపురం జిల్లా కంబం మండలం దర్శి లాయర్ కృష్ణకు చెందిన వృషభరాజములు 5400 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచాయి.నంద్యాల జిల్లా మిడుతూరు మండలం శ్రీవాణి, నందికొట్కూరు మండలం కొణిదేలకు చెందిన సుదర్శన్‌రెడ్డికి చెందిన వృషభరాజములు 5021.5 అడుగులదూరం లాగి నాల్గవ స్థానంలో నిలిచాయి. మార్కాపురం జిల్లా అర్ధవీడు మండలం పాపినేనిపల్లె పలాస వినితగౌడుకు చెందిన కృషభరాజములు 4958.5 అడుగులదూరం లాగి ఐదవ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా మిడుతూరు మండలం జలకనూరు గుండం రమణారెడ్డికి చెందిన వృషభరాజములు 4500 అడుగుల దూరం బండను లాగి ఆరవ స్థానంలో నిలిచాయి. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం తిప్పనూరు తలారి దస్తగిరికి చెందిన వృషభరాజములు 4200 అడుగుల దూరం లాగి ఏడవ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పగిడ్యాలకు చెందిన ఈ. జయచంద్ర గౌడుకు చెందిన వృషభరాజములు 3347.9 అడుగుల దూరంలాగి ఎనిమిదవ స్థానంలో నిలిచాయి. మొదటి బహుమతి రూ. 80వేలు (దాత: కీ.శే. పుల్యాల చరణ్‌రెడ్డి జ్ఞాపకార్థం మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి) రెండవ బహుతి రూ. రూ. 60వేలు (దాతలు : కీ.శే. బచ్చు రాఘవరెడ్డి, కీ.శే. బచ్చుల లక్ష్మీదేవమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు బచ్చు శివారెడ్డి, బచ్చు కృష్ణారెడ్డి ) మూడవ బహుమతి రూ. 40వేలు (దాత: పగిడ్యాల శ్రీలేఖ ఏజెన్సీ ప్రొప్రెటర్ ఎ.తిమ్మారెడ్డి, మణికంఠసీడ్స్ (ప్రొప్రెటర్ రాముడు) నాల్గవ బహుమతి రూ. 30వేలు (దాతలు : పుల్యాల రాజశేఖరెడ్డి, బొగ్గుల దామోదరెడ్డి, పుల్యాల శ్రీనివాసరెడ్డి, ఒగిలి శ్రీనివాసులు) ఐదవ బహుమతి రూ. 20వేలు (దాతలు : పెద్దిరెడ్డి భూషిరెడ్డి) ఆరవ బహుమతి రూ. 10వేలు (దాత : గౌరు అంబిరెడ్డి) ఏడవ బహుమతి 5వేలు (దాత : బొగ్గుల దామోదరెడ్డి ) ఏనిమిదవ బహుమతి రూ. 3వేలు ( దాత : సుధాకరగౌడు) విజేతలైన వృషభరాజముల యజమానులకు నగదు బహుమతులను దాతలు అందజేశారు. గ్రామరైతు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు రైతులు వ్యాక్యాతలు శివశంకరరెడ్డి, ఆదోని గోపాల్ పాల్గొన్నారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ఆత్మకూరు డిఎస్పీ రామాంజులు నాయక్, నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం ఆదేశాలమేకు ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర, ఎఎస్ఐ సుబ్బారావు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మూలపెద్దమ్మ హుండీ లెక్కింపు



**గడివేముల, మార్చి 30, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో వెలసిన మూలపెద్దమ్మ తల్లి హుండీలెక్కింపు నిర్వహించినట్లు ఆలయ అధి కారి హనుమంతరావు తెలిపారు.సోమవారం ఆలయ ఆవరణలో ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి,పర్యవేక్షణఅధికారి హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. మూలపెద్దమ్మ తల్లి ఆలయానికి ఒకనెల లెక్కింపు ద్వారా రూ.300154 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారి హనుమంతరావు తెలిపారు. పర్యవేక్షణాధి కారి పి.హరిచంద్రరెడ్డి, చైర్మన్ దేశం రమణారెడ్డి, సిబ్బంది వెంకటసుబ్బయ్య తెలిపారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక



**బేతంచెర్ల, మార్చి 30, ప్రభాతవార్త:** పట్టణంలోని సుబ్బారెడ్డి కాలనీకి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి సమక్షంలో పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్న లక్ష్మీ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఈసందర ్భంగా పార్టీలోకి చేరేందుకు వచ్చిన శ్రీరాములు సులోచనలతో పాటు పలువురికి ఎమ్మెల్యే టీడీపీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతికార్యకర్తకు అన్నివేళల అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని స్వాగతిస్తు పలువురు వైసీపీ నుండి టీడీపీలోకి తరలివస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజరు

**పగిడ్యాల, మార్చి 30,ప్రభాతవార్త**

పగిడ్యాల మండలం ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో నిర్వహిస్తున్న 10వతరగతి పరీక్షా కేంద్రంలో సోమవారం 102 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి వుండగా 101మంది పరీక్షలకు హజరుకాగా ఒక్కవిద్యార్థిమాత్రమే పరీక్షలకు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిల్వారాచల్, డిపార్టుమెంటు అధికారి షంషీర్‌ఖాన్ తెలిపారు. మండలం పరిధిలోని లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పరీక్షా కేంద్రంలో 157మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకాగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని, చీఫ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, డిపార్టుమెంటు అధికారి అరుణకుమారి తెలిపారు. పగిడ్యాల పరీక్షా కేంద్రంలో 169 మంది విద్యార్థులగాను అందరు పరీక్షలకు హాజరుకాగా ఇద్దరు ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హజరైనట్లు చీఫ్ సూపరింటెండెంటు శ్రీరామచంద్రమూర్తి , డిపార్టుమెంటు అధికారి ఎల్లనాయుడు తెలిపారు.

# పండగలను ప్రశాంతంగా జరుపుకోండి

– పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య



**హొళగుంద, మార్చి 30, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో ఏప్రిల్ 2వ తేదీన జరగబోయే హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, తహసీల్దార్ నిజాముద్దీన్‌లు అన్నారు. సోమవారం హొళగుంద పోలీస్‌స్టేషన్ ఆవరణలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని సామాజికవర్గాలతో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఇరువర్గాలతో శోభాయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. గ్రామంలోని అన్ని సామాజికవర్గాలు కలిసిమెలిసి ఉండాలని గ్రామపెద్దలకు సూచించారు. గ్రామంలో ప్రతిఒక్క పండగలను అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని గ్రామస్తులకు సూచించారు. హొళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్, అన్నివర్గాల మతపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ బదిలీపై వెళ్లాలి




**కర్నూలు మున్సిపల్, మార్చి 30, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బదిలీపై వెళ్లాని కోరుతూ సోమవారం వెంకటరమణ కాలనీలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ కమిషనర్ చాంబర్ వద్ద కాంట్రాక్టర్లు ధర్నా చేపట్టారు. కమిషనర్ గో బ్యాక్ అంటూ కాంట్రాక్టర్లు నినాదాలు చేశారు. నగరంలో చేపట్టిన 150 అభివృద్ధి పనులకు రూ.20 కోట్ల బిల్లులు నిధి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని కమిషనర్‌ను కాంట్రాక్టర్లు కలిసి విన్నవించినప్పటికి పట్టి పట్టనట్లు వ్యవహారించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. 5.5 కోట్ల డిపాజిట్ మొత్తాన్ని నిధి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని కాంట్రాక్టర్లు వాపోయారు. కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగుతున్నారన్న సమాచారంతో హడావిడిగా గత మూడు రోజుల నుండి కేవలం రూ.2.5 కోట్ల బిల్లులు మాత్రమే నిధి పోర్టల్‌లో అప్లోడ్ చేశారన్నారు. నగర కమిషనర్ మేం చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు చేసేందుకు ప్రతి కాంట్రాక్టర్ నుండి 5 నుంచి 7 శాతం మాముళ్ల తీసుకొని బిల్లులు చేయడం జరుగుతుందన్నారు. ఏ కాంట్రాక్టర్ అయినా ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే సంబంధం లేని ప్రశ్నలు వేస్తు బిల్లులను ప్రాసెస్ చేయకుండా మధ్యలోనే అపివేసి బిల్లులు రాకుండా చేస్తారని వివరించారు. ఈకమిషనర్ వేధింపులకు పాల్పడడంతో ఉద్యోగులు దీర్ఘకాలిక సెలవులపై వెళ్లిపోతున్నారని తెలిపారు. ప్రస్తుతం కమిషనర్ దృష్టి కాంట్రాక్టర్‌లపై పడిందన్నారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు ఎస్ఎండి షరీఫ్, మనోహర్‌రెడ్డి, సుల్తాన్ , నరసింగరావు, రఘోత్తమరెడ్డి విక్రమ్ పాల్గొన్నారు.

# జినైయిన్ అయితే వెంటను పరిష్కారము చేస్తాం..




**నంద్యాల, మార్చి 30, ప్రభాతవార్తప్రతినిధి :** ప్రజల నుండి వచ్చిన పిర్యాదులు జినైయిన్ అయితే వెంటనే పరిష్కారము చూపుతామని జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ చెప్పారు. సోమవారము తన బంగ్లాతో జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ గ్రీవెన్సు కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భముగా సమస్యలను అన్నింటిని అయన ఎంతో ఓర్పుతో విన్నారు. అనంతరము యస్‌పి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన పిర్యాదుల సరైనవైయితే వాటికి వెంటనే పరిష్కారము చూపుతామని చెప్పారు. ఒక వేల అది చాలా సున్నితమైతే దానిని చట్టం పరిదిలో విచారణ చట్టం ప్రకారము న్యాయం చేస్తామన్నారు. పిర్యాదులో కొన్నిఎస్సి కార్పరేషన్‌లో ఉద్యోగము ఇప్పిస్తానని రాజు అనే వ్యక్తి నమ్మించి నా వద్ద నుండి 150000 తీసుకుని ఉద్యోము ఇప్పంచకుండా డబ్బులు తిరగి ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయాలని నంద్యాల పట్టణానాకి చెందిన సురేష్ జిల్లా యస్‌పికి పిర్యాదు చేశారు,నిరుద్యోగినైన నీ పేరుపైన గొల్లనాగరాజు అనే వ్యక్తి తప్పుడు డాక్యుమెంటు సృష్టించి బ్యాంకు నందు రూ 600000 పర్సునల్ లోన్ తీసుకుని డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడనిఖాజా అనే వ్యక్తి యస్‌పి పిర్యాదు చేశాడు. నా పొలాన్నిఇ దౌర్జన్యముగా కబ్జా చేసి పొలానికి దార లేకుండా చేసిన విజయ్ కుమారు పై చర్యలు తీసకొని నాకు న్యాయం చేయాలని శిరువెల్ల మండలం కోటపాడు గ్రామానిక చెందిన చిన్నయ్య జిల్లా యస్‌పికి పిర్యాదు చేశాడు.

# ప్రతి పేదవానికి ఇళ్లు ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– రెండు దఫాల్లో 5.50 లక్షల ఇళ్ళను లబ్దిదారులకు పంపిణి – ఎమ్మెల్యే కోట్ల



**బేతంచెర్ల, మార్చి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇల్లు లేని పేద కుటుంబం ఉండకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రెండు దఫాల్లో ఇప్పటికే 5.50 లక్షల ఇళ్ళను లబ్దిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగిందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ గృహాలను నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి లబ్దిదారులతో గృహ ప్రవేశం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత 2025లో 3 లక్షల ఇళ్ళను రెండోవిడత 2.50 లక్షల ఇళ్ళను లబ్బిదారులకు అందజేసి గృహప్రవేశం చేయించడం జరిగిందన్నారు. గృహప్రవేశం చేసిన లబ్బిదారులకు పట్టాలు అందజేయడంతో పాటు దుష్‌శాలువతో ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం ప్రధాన రహదారి నుండి సబ్ రిజిస్ట్రర్ అఫీసు వరుకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే భూమి పూజ చేయడం జరిగింది. వారితో పాటు ఎంపీడీవో ఫజుల్ రహిమాన్, నగరపంచాయితీ కమిషనర్ హౌసింగ్ ఏఈ సిబ్బంది, టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్నలక్ష్మీ, భీమేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

# ఎదురుపాడులో బండలాగుడు పోటీలు

**కొత్తపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎదురుపాడులో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సోమవారం అరుపండ్ల విభాగ వృషభాల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గోనెగండ్ల మండలం చిన్ననేలటూరు గ్రామానికిచెందిన దొడ్డి హనుమంతు 45.82 అడుగులు లాగి మొదటి రూ.40 వేలు, పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన తెలుగు పల్లవి వైఎస్సార్ జిల్లా పాలూరు గ్రామంకుచెందిన వెంకట హేమలతరెడ్డి వృషభాలు 4482.2 అడుగులు లాగి రెండవ బహుమతి రూ.30 వేలు, గోస్పాడు మండలం ఒంటెవెలగల గ్రామానికి చెందిన గురువర్ధన్ వృషబాలు 3600 అడుగులు లాగి మూడవ బహుమతి రూ.20 వేలు ఉండవల్లి మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన వృషబాలు 3568.1 అడుగులు లాగి నాల్గవ బహుమతి రూ.15 వేలు, కొత్తపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన శేక్‌బాయి చిన్న మౌలాలి వృషబాలు 3040.2 అడుగులు లాగి ఐదవ బహుమతి రూ.10 వేలు, గడివేముల మండలం పెసరవాయి గ్రామ నాగేశ్వర్‌రావు వృషబాలు 2714.4 అడుగులు లాగి 6వ బహుమతి రూ.5 వేలు సొంతం చేసుకున్నారు. పోటాపోటిగా జరిగిన బండలాగుడు పోటీలు విక్షించేందుకు మండలంలోని అయా గ్రామాల నుండి ప్రజల అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

# నేటి నుంచి శరణ బసవ పురాణ ప్రవచనం ప్రారంభం

– ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ



**హొళగుంద, మార్చి 30, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో నేటి (మంగళవారం) నుంచి శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కలబురిగి శరణ బసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ శరణ బసవేశ్వర 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నేటి నుంచి 21 రోజుల పాటు పురాణ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

04 page 31_04 page 31.qxd 30-03-2026 PM 10:40 Page 1



# ఆదోనినీ అందమైన నగరంగా.. చూడాలి

**: కూటమి నాయకులైతే నిబంధనలు వర్తించవా.**
**ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.**

**ఆదోని టౌన్ మార్చి 30 ప్రభాతవార్త :**

ఆదోని ని అందమైన నగరంగా చూడాలని ఆదోని పుర ప్రజలు నాకు పట్టం కట్టారని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అన్నారు. అయితే కొందరి కూటమి నాయకులు నిబంధనలు అతిక్రమించి భవనాలను నిర్మాణం ఇస్తే కూటమి నాయకులకు నిబంధనలు వర్తించవా అని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అన్నారు....? ఆదోని పట్టణాన్ని అందమైన నగరంగా చూడాలన్నదే నా ఉద్దేశమని గత 30 ఏళ్లగా ఆదోని అభివృద్ధికి నోచుకోలేదని అందుకోసమే ఆదోని పుర ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నా పైన ఉందని నేను ప్రజలకు మాత్రమే సమాధానం చెబుతానని ఈ తాటాకు చెప్పులకు భయపడనని అన్నారు. ఆదోని పట్టణంలోని కూటమి పార్టీకి చెందిన ఓ నాయకుడు నిబంధనల అతిక్రమించి భావన నిర్మాణం చేసి నాపై బురద చల్లే ప్రయత్నం చేశారని ఇలాంటి ఆరోపణలకు నేనేమి భయపడనని నేను ప్రజలకు మాత్రమే సమాధానం చెబుతానని అన్నారు. ఆదోని పట్టణం అభివృద్ధి చెందాలంటే ఇలాంటి నాయకులు నిబంధనలు అతిక్రమించి భవన నిర్మాణం చేస్తే అందమైన నగరంగా ఆదోని ఇంకెక్కడ అవుతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వమైన నాయకులైతే నిబంధనలలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని ఈ విధంగా ఏ పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీలో అధికారం ఉన్నప్పుడు నిబంధనలు అధిక్రమించి భవన నిర్మాణం చేస్తే పుర ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సింది ఏర్పడుతుందని అందువలన నిబంధనలు ప్రకారమే ప్రతి ఒక్కరూ భవన నిర్మాణం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కూటమి పార్టీ నాయకుడు గుజిరి ర రావుఫ్ వ్యక్తి నన్ను కలవడం వాస్తవమే కానీ నాకు ఎటువంటి డబ్బులు ఇవ్వలేదని ఇచ్చి ఉంటే ఆయన నిరూపించుకోవాలని అన్నారు. నేను భావన నిర్మాణం చేసుకుంటున్నాను అన్న మాట చెప్పడం వాస్తవమే



కాకపోతే చూపించిన అనుమతులు వేరే అక్కడ జరుగుతున్న నిర్మాణం వేరే అని నిబంధన ప్రకారం నిర్వహించుకోవాలని ఆయన పేర్కొన్నారు. నన్ను రాజకీయంగా ఇబ్బందులు పెట్టేందుకు ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా నాకు రాజకీయంగా పుష్కలంగా రాజకీయాలు నాయకుల అన్నదండలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే మీడియా మిత్రులు కూడా ఆయన కోరిన అనుమతులు ఇక్కడ చేస్తున్న నిర్మాలను టేప్ తీసుకుని కొలతలు నిర్వహించవచ్చని ఆయన పేర్కొన్నారు

# చలివేంద్రాల ఏర్పాటు అవసరం



**: కలెక్టర్ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం**

**కర్నూలు, మార్చి 30, ప్రభాతవార్త :**

ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లాలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. సోమవారం జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తాగునీరు, మజ్జిగ పంపిణీ చలివేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున, వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు మరియు సిబ్బంది సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు ఈ చలివేంద్రం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు, చల్లని మజ్జిగను నిరంతరం అందుబాటులో ఉంచుతామని చెప్పారు. జిల్లాలో ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రధాన కూడళ్లలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, తగినంత నీరు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చిరంజీవి, టూరిజం అధికారి నారాయణ, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు మంజూరు చేయిస్తాం

**: పతికొండ ఎమ్మెల్యే శ్యాం బాబు**



**వెల్దుర్తి, మార్చి 30,ప్రభాతవార్త :**

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా గృహాలు మంజూరు చేయిస్తామని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబు అన్నారు. వెల్దుర్తి మండలంలోని బుక్కాపురం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఎన్టీఆర్ పక్కా గృహాలను సోమవారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ గ్రామ టిడిపి నాయకులు, అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా రామళ్లకోట రహదారిలో గత ప్రభుత్వంలో మూతబడిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే శ్యాంబాబు నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు, కార్యకర్తలు మేళా తాళాలు, బాణాసంచా పూలతో ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. అనంతరం పుల్లగుమ్మి గ్రామంలో కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందిన తెదేపా సీనియర్ నాయకులు మురసాని నాగేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. నాగేశ్వర్ రెడ్డి సోదరుడు మురసాని రఘునాథరెడ్డికి గుండె శస్త్ర చికిత్స జరిగిందని తెలుసుకొని అతని ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యాంబాబు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం లో నాడు పెద్దలు డిప్యూటీ మాజీ సీఎం కేఈ కృష్ణమూర్తి హయాంలో రైతులకు సాగునీరు ప్రజలకు త్రాగునీరు అందించేందుకు కృషి చేశామని గుర్తు చేశారు. ఏమైనా అభివృద్ధి జరిగిందంటే అది చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వంతోనే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలు, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలి



**కర్నూలు అర్బన్, మార్చి 30ప్రభాతవార్త :**

పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించడంతో పాటు పెట్రోలు, డీజిల్ కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద సిటీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. క్రాంతి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అధిక పన్నుల విధానం వల్ల ఎల్పీజీ, పెట్రోలు, డీజిల్ ధరలు సామాన్య ప్రజలపై భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంధన ధరల పెరుగుదల కారణంగా రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలతో పాటు రైతులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎక్సైజ్ సుంకాలు తగ్గించాలని, ఎల్పీజీ సబ్సిడీ పునరుద్ధరించాలని, పెట్రోలు, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యాట్ తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష మాట్లాడుతూ గ్యాస్ బుకింగ్ చేసినప్పటికీ సరఫరాలో ఆలస్యం జరుగుతోందని, ఇటీవల గ్యాస్ సిలిండర్ ధర పెంపు ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. పెట్రోలు కొరతపై ప్రజల్లో అనిశ్చితి నెలకొన్నదని, దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. ధర్నా సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు, జెండాలతో నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ, కిసాన్ కాంగ్రెస్, మైనార్టీ, ఎస్సీ, ఓబీసీ సెల్ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందీశ్వర స్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలం ప్రాజెక్టు మార్చి 30,ప్రభాతవార్త**

త్రయోదశి ఘడియలు రావడంతో నందీశ్వరస్వామి వారికి విశేషార్చన జరిపించ బడింది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించ బడింది. ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, రాకుండాజనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.

# రాష్ట్ర ప్రభుత్వం పల్లెల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోంది

**– మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధిః**

రాష్ట్ర ప్రభుత్వం పల్లెల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం గోస్పాడు మండలం తేళ్ళపూరి గ్రామంలో భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఫరూక్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు భూమిపూజ చేశారు. తేళ్లపూరి కుందూనది నుండి దస్తగిరి స్వామి వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు, జెజెఎం నిధుల కింద ఏర్పాటుచేసిన వాటర్ స్కీమ్, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల సౌకర్యం, గ్రామ సచివాలయ, అంగన్వాడి స్కూళ్లు, పాఠశాల అభివృద్ధి పనులు, రూ.1.25 కోట్ల అంచన వ్యయంతో చేపట్టనున్న శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థాన పునరుద్ధరణ (జీర్ణోద్ధరణ) పనులకు మంత్రి భూమి పూజ, ఆర్వో వాటర్ ప్లాంట్, మరికొన్ని సీసీ రోడ్డు నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తేళ్ళపూరి



గ్రామ పంచాయితీలో 9 అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం మరిన్ని కొత్త పనులకు శ్రీకారం చట్టడం సంతోషకరమన్నారు. గ్రామాల్లో భక్తిభావం అధ్యాత్మికత పెంపొందేలా ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి ద్వారా భావితరాలకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను అదేశించడమైందని గ్రామ ప్రజలు కూడ అభివృద్ధి పనుల్లో భాగస్వాములై ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాబోయే రోజుల్లో తేళ్ళపూరి గ్రామాన్ని ఒక ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సరపంచ్ కాటంరెడ్డి సుధామణి, కెసికెనాల్ డిసి చైర్మన్, గోస్పాడు మండల టీడీపీ అధ్యక్షులు కాటంరెడ్డి తులసీశ్వర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై అసెంబ్లీ తీర్మానం అభివృద్ధి వ్యూహమా..? రాజకీయమా..?

**-ఎమ్మెల్సీ ఇసాక్ బాషా**

**నంద్యాల, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధిః**

ఏపీ రాజకీయాల్లో మళ్లీ అమరావతి ప్రకంపనలు మొదలయ్యాయి. ఒకవైపు 2028 కల్లా రాజధాని పూర్తిచేస్తామని కూటమి ప్రభుత్వం చెబుతుంటే మరో వైపు ఇదంతా ఒక డైవర్షన్ పాలిటిక్స్ అని వైసీపీ ప్రతిపక్షం మండిపడుతోంది. అసెంబ్లీ తీర్మాణం చేయడం కేవలం రెండోవవిడత ల్యాండ్ పూలింగ్ కోసం ఆడుతున్న డ్రామా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అసలు అమరావతిలో జరుగుతున్నదేంటి? అభివృద్దా లేక కేవలం అప్పుల కుప్పా? ఈ అంశంపై వైఎస్సార్‌సీపీ నేతలు ఎమ్మెల్సీ ఇసాక్ బాషా అధ్యక్షతన వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మట్లాడుతూ అమరావతిపై ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన తీర్మానం ఇప్పుడు చర్చనాయాంశంగా మారిందన్నారు. అధికారంలో ఉండి ఏవరు అడ్డుకునేవారు లేకపోయినా తీర్మాణాల



పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నా యన్నారు. ముఖ్యంగా 2028 గడువు విధిస్తూనే రాజధానిని ఏవరైనా మార్చేస్తారు అనే ప్రచారం చేయడం కూటమి ప్రభుత్వం నేతలకు వారిపైనే నమ్మకం లేదని సూచిస్తోందన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం కొరకు ఖర్చులెక్కలు మొదటి లక్ష కోట్లు, రెండోదశ మరో 50 వేల కోట్లు ఇలా దాదాపు రూ.2 లక్షల కోట్ల భారాన్ని రాష్ట్రం మోయగలదా? అని కూటమి నేతలను సూటిగా ప్రశ్నించారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని చెబుతూనే రూ.47 వేల కోట్లు అప్పులు చేయడం, 5 వేల కోట్లు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లుగా ఇవ్వడంపై అనేక అనుమానాలు రెకెత్తిస్తున్నాయన్నారు. విపక్షాల ప్రధాన ఆరోపణ అమరావతి నిజంగా ఆంధ్రుల ఆత్మగౌరవ కేంద్రంగా మారుతుందా లేక అవినీతి అడ్డాగా మారుతుందా? ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజధాని నిర్మాణం టెండర్లలో గూడుపురాణి ఉందని 4శాతం ఎక్సెస్ వేయడం అవినీతికి తార్కాణం అన్నారు. అమరవాతి సెల్ఫ్‌ఫైనాన్స్ ప్రాజెక్టు అయితే రూ.47 వేల కోట్ల అప్పు ఎందుకన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర వైసీపీ కౌన్సిల్ మెంబరు గోపవరం సాయినాథ్‌రెడ్డి, రామలింగారెడ్డి, రాష్ట్ర అగ్రికల్చర్ జాయింట్ సెక్రెటరీ రత్నబాబు చౌదరి, సెక్రెటరీ శశికళారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, దాల్మిల్ అమీర్, అనిల్ అమృత్‌రాజ్, టైలర్ శివ, రామసుబ్బయ్య, రసూల్ అజాద్, దేవనగర్ బాష, శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పట్ల అధికారుల.. చిన్న చూపు..!

**: బ్యాక్లాగ్ పోస్టుల దరఖాస్తుల్లో రద్దీ.. ఏర్పాట్లు శూన్యం**



**కర్నూలు అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త :**

దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించి దరఖాస్తుల స్వీకరణలో భారీ రద్దీ నెలకొంది. చివరి రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అధిక సంఖ్యలో అభ్యర్థులు కార్యాలయానికి తరలివచ్చారు. ఈ క్రమంలో కార్యాలయం వద్ద రద్దీ పెరగడంతో అధికారులు టోకెన్ విధానాన్ని అమలు చేశారు. అయితే అభ్యర్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు దివ్యాంగులను చిన్న చూపు చూశారు. వారికి కనీసం కూర్చోవడానికి కుర్చీలు తగినన్ని అ రెంజ్ చేయడంలో అలసత్వం వహించారు. అభ్యర్థులు కూర్చోటానికి కుర్చీలు లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ క్రమంలో కూర్చునేందుకు కుర్చీలు లేకపోవడంతో పలువురు నేలపైనే కూర్చొని తమ దరఖాస్తులు పూర్తి చేసిన దృశ్యాలు కనిపించాయి. అలాగే తాగునీరు వంటి ప్రాథమిక వసతులు లేకపోవడంతో అభ్యర్థులు



ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ రేపటితో ముగియనుంది. ఈ విషయంపై సూపరింటెండెంట్‌ను వివరణ కోరగా, గడువు సమీపిస్తున్నందున ఒక్కసారిగా అభ్యర్థుల సంఖ్య పెరిగిందని, అందువల్ల టోకెన్ విధానాన్ని అమలు చేయాల్సి వచ్చిందని తెలిపారు.

# కరివేన గ్రామంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభం

**: విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ చైర్మన్‌గా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

**ఆత్మకూరు మార్చి 30 ప్రభాతవార్త :**

కూటమి పాలనలో నల్లమలలో నివసించే చెంచు గిరిజనులకు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు సోమవారం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కరివేన గ్రామంలో స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమాన్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఘనంగా ప్రారంభించి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, చెంచు గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పిఓ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమం కోసం పలు ఉపయోగకర వస్తువులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గిరిజన మహిళలకు 10 కుట్టు యంత్రాలు, 36 తార్పట్టాలు, 4 తైవాన్ స్ప్రేయర్లు అందజేయగా, హార్టికల్చర్ రైతులకు



మొక్కల సంరక్షణ కోసం కత్తెరలను పంపిణీ చేశారు. ప్రభుత్వం గిరిజనుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించిన స్వర్ణాంధ్ర విజన్-2047 ద్వారా ప్రతి కుటుంబానికి అభివృద్ధి దిశా నిర్దేశం కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుని సంతోషంగా జీవించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని వివరించారు. విద్య వైద్యం, ఉపాధి అవకాశాల విస్తరణ ద్వారానే బంగారు కుటుంబాలు సాకారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామాలు పట్టణాల్లో ఉన్న విద్యావంతులు అనుభవజ్ఞులు తమ ప్రాంత అభివృద్ధికి మార్గదర్శి లుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే త్రాగునీరు, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అదే సమయంలో గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ మాయమాటలకు లోనుకాకుండా ప్రజలు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న తమను మరోసారి ఆశీర్వదించాలని కోరుతూ స్వర్ణాంధ్ర విజన్‌తో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల తహసిల్దార్ రత్న రాధిక, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఓబులేసు, వ్యవసాయ శాఖ ఏడిఏ కె.హేమలత, ఐటీడీఏ పీవో కేజీ నాయుడు, ఎంపీడీవో నాగేంద్రుడు, ఐటీడీఏ మేనేజర్ కేజీ నాయక్, అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి, లతోపాటు వివిధ శాఖల అధికారులు మరియు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా, మరియు వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందవరంలో శ్రీ చౌడేశ్వరి దేవాలయానికి.. రూ.40 వేల విరాళం



**బనగానపల్లె, మార్చి 30 ప్రభాతవార్త:**

మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి భక్తులు ఉదారంగా విరాళం అందజేశారు. కడప జిల్లా ప్రొద్దుటూరు వాస్తవ్యులు బొలిశెట్టి గోపాల్ వారి ధర్మపత్ని సావిత్రి గారు, వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం రూ.40,116 నగదును విరాళంగా సమర్పించారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు

# ఇల్లులేని పేదలందరికి గృహాలు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయం

**– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పాములపాడు, మార్చి 30, ప్రభాతవార్తః**

టీడీపీ ప్రభుత్వంలో ఇల్లులేని ప్రతినిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం పాములపాడు గ్రామంలో పీఎంఏవై పథకం కింది మైనార్టీ కాలనీలో ఎస్ వలి నిర్మించుకున్న నూతన గృహాన్ని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య రిబ్బన్ కట్‌చేసి గృహ ప్రవేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న మూడు సంవత్సరాల్లో ఇల్లు లేనివారికి ఇళ్లు నిర్మించే దృడసంకల్పంతో ఉన్నారని ఇల్లులేని ప్రతిఒక్కరికి ఇల్లు నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడివో చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, ఇంచార్జీ హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, సొసైటి చైర్మన్ గోవిందు, యూనిట్ ఇంచార్జి నబిరసూల్, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్‌రావు, పాములపాడు నాయకులు మేకల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మంత్రాలయం, మార్చి 30, ప్రభాతవార్త;**

మండల పరిధిలోని వగరూరు గ్రామంలో ప్రభుత్వం తరపున నిర్మించిన నూతన గృహాలను ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి, ఇన్‌చార్జి విశ్వనాథ్‌రెడ్డి, వీరారెడ్డి, జయరాంరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, కోలే మాబాషా, హౌసింగ్ ఈఈ చంద్రశేఖర్, ఏఈ వీరేంద్ర, తహసీల్దార్ రమాదేవి, స్పెషల్ ఆఫీసర్ రాజు, డిప్యూటీ ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి దశరథ్, వీఆర్వో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.